WWW.KALAMNIGHA.COM

కలం నిఘా
తెలుగు దినపత్రిక

హైదరాబాద్ ఆదివారం 2 ఫిబ్రవరి 2025

సంపుటి: 14, సంచిక: 304 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## వ్యవసాయం...
## వైద్య రంగాలకు పెద్దపీట

ఇన్‌కమ్ ట్యాక్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చాం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతా రామన్



2



## ఛత్తీస్‌గఢ్‌లో
## భారీ ఎన్‌కౌంటర్

ఎనిమిది మంది మావోయిస్టులు హతం 2



# పేదరికం లేని దేశంగా...
# కేంద్ర బడ్జెట్

### రూ. 50,65,345 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలు

- 12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ కల్పిస్తూ మధ్య తరగతిని ఆకట్టుకునే యత్నం
- చిన్న తరహా పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా
- 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్
- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ
- సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు
- ఎనిమిదవ సారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన నిర్మలా సీతా రామన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** వేతన జీవులకు ఊరట కలిగిస్తూ చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహ మిస్తూ అన్నదాతలకు అండగా నిలిచేలా భరోసానిస్తూ...కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ కేంద్ర వార్షిక బడ్జెట్2025-26ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వైద్య విద్యార్థులకు తీపి కబురు అందించారు. మొత్తం రూ. 50,65,345 కోట్లతో 2025-26 ఏడాది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ప్రధానంగా మధ్యతరగతి ప్రజానీకానికి భారీ ఊరట లభించింది. రూ.12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. అలాగే రక్షణ శాఖకు అధికంగా నిధులు కేటాయించింది. లోక్‌సభలో ఎనిమిదోసారి బడ్జెట్‌ను కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మాటలను ఉటంకిస్తూ...బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. వ్యవసాయం, ఎగుమతులు, పెట్టుబ డులు సహా ఆరురంగాల్లో సమూల మార్పులు చేశారు. వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ తోపాటు భూ రికార్డుల డిజిటల్కైజేషన్‌కు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. హోమ్ స్టే కల్పించేవారికి ప్రభుత్వ రుణాలు, ఐఐటి, ఐఐఎంలో కొత్తగా 10వేల ఫెలోషిప్స్‌కుబడ్జెట్ లో నిధులు కేటాయించారు. తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్ లో చేయూతనిచ్చారు. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయస్థాయి ప్రణాళిక రూపొందిస్తు న్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బజడెట్‌లో అదనపు నిధులు కేటాయించారు. మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా లక్షలన్న రోట్లు కేటాయించారు. నగరాల అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక ప్రకటించారు. దేశంలో వెనుకబడి జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహించడంతో పాటు గోదాములు, నీటి పారుదల, ..మిగతా 2లో



## తెలంగాణకు
## కేంద్రం గుండు సున్నా

### ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ, మూసీలకు దక్కని నిధులు
### ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బడ్జెట్‌లో పెద్దపీట
### పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామన్న సీఎం రేవంత్

**హైదరాబాద్ ఫిబ్రవరి1 (నిఘా న్యూస్)** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని దీనిపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బజడెట్‌పై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి, కమాండ్ కంట్రోల్ సెంటర్లో సవిరీక్ష నిర్వహించారు. కేంద్రం పట్టించుకోని తెలంగాణ ప్రతిపాదనలపై చర్చించారు. అనంతరం సీఎం రేవంత్ విరిడియాతో మాట్లాడుతూ ఎన్నికలు ఉన్న రాష్ట్రలకే బజడెట్లో పెద్దపీట వేశారని మిగిలిన రాష్ట్రలను బడ్జెట్లో పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలతో చర్చించి, పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. కీలక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు నిధులు ఆశించి తెలంగాణ భంగపడిరది. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణకు నిధులు ఆశించగా నిరాశే మిగిలిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణకు దక్కాల్సిన నిధులను ప్రభుత్వం ఆశించగా కేంద్ర బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేకపోవడం గమనార్హం అన్నారు. గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్రం ముందు తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రతిపాదన ఉంచింది. హైదరాబాద్ నగరంలో తాగునీటికి రానురానూ డిమాండ్ ..మిగతా 2లో

## బీజేపీతో రేవంత్ చీకటి ఒప్పందం



### బడ్జెట్‌లో అన్యాయం జరిగినా నిలదీయలేరు
### తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెట్టిన జాతీయ పార్టీలు
### బడ్జెట్ కేటాయింపులపై ఘాటుగా స్పందించిన కేటీఆర్

**హైదరాబాద్, ఫిబ్రవరి1 (నిఘా న్యూస్):** జాతీయ పార్టీలు ఎప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేవని మరోసారి కేంద్ర బడ్జెట్‌తో మరోసారి రుజువైందని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ రెండు పార్టీల నుంచి చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే ఆ 16 మంది కలిసి ..మిగతా 2లో

## 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చేలా బడ్జెట్


### దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి
### 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చేలా బడ్జెట్
### పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయి
### వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తుంది
### బడ్జెట్‌పై ప్రధాని మోడీ విశ్లేషణ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి1 (నిఘా న్యూస్):** నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. ఎన్డీయే సర్కార్ కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి అని, 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్ అని అన్నారు. అన్నిరంగాల్లో యువతకు అవకాశాలు కల్పిస్తున్నామని, పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని, వికసిత్ భారత్ వైపు బడ్జెట్ అడుగులు వేయిస్తుందని చెప్పారు. ఆదాయం పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడంపై మాట్లాడుతూ, ..మిగతా 2లో

## వికసిత భారత్‌కు
## బడ్జెట్ తోడ్పాటు

### ఉద్యోగవర్గాలకు ఊరటనిచ్చేలా బడ్జెట్
### ప్రజలకు మేలు చేకూర్చేలా కేటాయింపులు
### ఉద్యోగవర్గాలకు ఊరటనిచ్చేలా ఇన్‌కమ్ ట్యాక్స్
### బడ్జెట్‌పై చంద్రబాబు హర్షం



**అమరావతి, ఫిబ్రవరి1 (నిఘా న్యూస్):**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెట్ ను ఆమె ప్రవేశపెట్టారని చంద్రబాబు పేర్కొన్నారు. వికసిత్ భారత్ విజన్‌ను ప్రతిబింభించేలా బడ్జెట్ ఉందని ప్రశంసించారు. ఉద్యోగ వర్గాలకు పెద్ద ఊరట లభించిందని అన్నారు. మహిళా, పేదల, యువత, వ్యవసాయదారుల సంక్షేమానికి బ్జడెట్ పెద్దపీట వేసిందన్నారు. రానున్న ఐదేళ్లలో ఆరు కీలక రంగాల్లో అభివృద్ధికి ఈ బ్జడెట్ మార్గదర్శకతం చేస్తోందన్నారు చంద్రబాబు. జాతీయ సౌభాగ్యానికి ఈ బ్జడెట్ ఓ ముందడుగు అని పేర్కొన్నారు. దేశ భవిష్యత్‌కు ఈ బ్జడెట్ బ్లూ ప్రింట్ లాంటిదన్నారాయన. మధ్యతరగతి వర్గానికి ట్యాక్స్ ..మిగతా 2లో



2

## మధ్య తరగతి ప్రజల
## డ్రీమ్ బడ్జెట్

### పేదలు, మధ్యతరగతితో పాటు ఉద్యోగులకు మేలు
### వివిధ కేటాయింపులతో తెలంగాణకు కూడా వాటా
### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వివరణ

## 75 ఏళ్లలో ఏనాడూ...
## ఇలాంటి బడ్జెట్ చూడలేదు

### కేంద్ర మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్ ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం రైతు, పేద, మధ్యతరగతి పక్షపాతమనటానికి వార్షిక బడ్జెట్ సాక్ష్యమని, దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్ అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కేంద్ర వార్షిక బడ్జెబ్‌పై కేంద్రమంత్రి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ ..మిగతా 2లో





## బుల్లెట్ గాయాలకు
## బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుంది

### కేంద్ర బడ్జెట్‌పై రాహుల్‌గాంధీ విమర్శ

**న్యూఢిల్లీ ఫిబ్రవరి1 (నిఘా న్యూస్):** పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్-2025పై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ స్పందించారు. ఈ బడ్జెట్ 'బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుగా ఉంది' అని ఆయన ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ప్రపంచమంతా అస్థిరత నెలకొని ఉందని, ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నదని, ..మిగతా 2లో

## తెలంగాణకు తీరని అన్యాయం

### ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకే ప్రాధాన్యం.. మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి1 (నిఘా న్యూస్):** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బడ్జెట్ కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్‌డీయే భాగస్వామ్య రాష్ట్రాలకే దక్కాయన్నారు. కేంద్ర జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతంగా ఉన్నప్పటికీ ఆమేరకు కూడా నిధులు కేటాయించలేదని అసహనం వ్యక్తం చేశారు. 'రాష్ట్రం నుంచి పన్నులు రూపంలో రూ.26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయి. గతంలో కంటే 12 శాతం మేర పెరిగినా రాజకీయ కారణాలతో తెలంగాణపై చిన్నచూపు చూశారు. భాజపాకు 8 మంది ఎంపీలను ఇచ్చినా తెలంగాణ ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని అన్నారు. బిహార్, ఢిల్లీ, ఏపీ, ..మిగతా 2లో



## ఛత్తీస్‌గఢ్‌లో
# భారీ ఎన్‌కౌంటర్
### ఎనిమిది మంది మావోయిస్టులు హతం

బీజాపూర్, ఫిబ్రవరి1 (నిఘా న్యూస్): ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లా గంగులూర్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇప్పటి వరకు ఎనిమిది మంది మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశాలున్నాయి. మావోయిస్టుల గురించి పక్కా సమాచారం అందుకున్న భద్రతా బలగాలు గంగులూర్ అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. ఉదయం 8.30 గంటల ప్రాంతంలో పోలీసులు, నక్సల్స్‌కు మధ్య ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది. ప్రస్తుతం ఇంకా మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య కాల్పులు జరుగుతున్నాయి. ఇందుకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉన్నది. ఇటీవల కాలంలో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగులుతున్నది. పార్టీ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, ఏఓబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి చలపతితో పాటు 16 మంది వరకు మావోలు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. తాజాగా జరిగిర ఎన్‌కౌంటర్‌లో మరో ఎనిమిది ప్రాణాలు కోల్పోయారు.

## తెలంగాణకు
# తీరని అన్యాయం

మొదటి పేజీ తరువాయి...

గుజరాత్ లకు ప్రాధాన్యత ఇవ్వడం కక్ష సాధింపు కాదా? సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలుమార్లు ప్రధాని మోదీ సహా కేంద్ర మంత్రులను కలిసి సహాయం కోసం అభ్యర్థించారు. మెట్రో రెండో దశ ప్రాజెక్టు విస్తరణకు కేంద్రం వాటాగా రూ.17,212 కోట్లు కేటాయించాలని కోరినా రూపాయి కూడా ఇవ్వలేదు. ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతోన్న హైదరాబాద్, శివారు మున్సిపాలిటీలకు సీఎస్ఎంపీ కింద భూగర్భ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని విన్నవించుకున్నా బడ్జెట్‌లో కేటాయింపులు చేయకుండా అన్యాయం చేశారు' అని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## వికసిత భారత్‌కు
# బడ్జెట్ తోడ్పాటు

మొదటి పేజీ తరువాయి...

రిలీఫ్, ఈ బడ్జెట్‌లో వచ్చిన అదనపు ప్రయోజనం అని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రశంసించారు. ఈ బడ్జెట్ ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ మీద వరాల జల్లు కురిపించింది కేంద్ర ప్రభుత్వం. ప్రత్యేకంగా కేటాయింపులు చేసింది. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది కంటే రూ.400 కోట్లు అధికంగా కేటాయించిన కేంద్ర ప్రభుత్వం.. మొత్తంగా రూ.5,936 కోట్లు ఇస్తున్నట్లు పేర్కొంది. విశాఖ పోర్టుకు కూడా గతేడాదితో పోలిస్తే రూ.445 కోట్లు అధికంగా ఇస్తున్నామని తెలిపింది. మొత్తంగా విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు కేటాయించింది. ఇందులో పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు, విశాఖ స్టీల్‌కు రూ.3,295 కోట్లు విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ కి రూ. 186 కోట్లు, ఏపీ ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ. 162 కోట్లు, లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ఆపరేషన్‌కి మద్దతుగా రూ. 375 కోట్లు ఏపీలో రోడ్లు, వంతెనల ప్రాజెక్టుకు రూ.240 కోట్లు, ఏపీ ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు 2వ దశకు రూ.242.50 కోట్లు కేటాయింపులు జరిగాయి.

# 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చేలా బడ్జెట్

మొదటి పేజీ తరువాయి...

ప్రజల సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించిందని అన్నారు. రూ. 12 లక్షల వరకూ ఎలాంటి పన్నూ లేదని, అన్ని ఆదాయ వర్గాలకు పన్నులు తగ్గించారని, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సేవింగ్స్, పెట్టుబడులు, వినియోగం పెరగడంతో పాటు శీఘ్ర వృద్ధి సాధ్యమని అన్నారు. ఇలాంటి జనతా జనార్ధన్, పీపుల్స్ బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్, ఆమె టీమ్ మొత్తానికి తాను అభినందనలు తెలియజేసుకుంటున్నానని చెప్పారు. సహజంగా బడ్జెట్ అన్నప్పుడు ఖజానా నింపేందుకు దృష్టి సారిస్తారని, ఈ బడ్జెట్ మాత్రం ప్రజల సేవింగ్, జేబులు నింపే బడ్జెట్ అని అన్నారు. సంస్కరణల పరంగా కీలకమైన చర్యలు ఇందులో తీసుకున్నామని అన్నారు. న్యూక్లియర్ ఇంధనరంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడం చరిత్రాత్మకమని చెప్పారు. అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు. షిప్ బిల్డింగ్‌కు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో ప్రోత్సాహం కల్పించడం వల్ల ఆత్మనిర్భర్ భారత్ మరింత ఊపందుకోనుందని, షిప్ బిల్డింగ్ రంగంలో గరిష్ట ఉపాధి లభిస్తుందని చెప్పారు. పర్యటక రంగం అభివృద్ధికి కూడా దేశంలో ఎన్నో అవకాశాలున్నాయని, 50 టూరిస్టు స్టేషన్లలో హోటళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో హోటళ్లను తీసుకురావడం వల్ల టూరిజం సెక్టార్‌కు మంచి ఊపందుకుంటుదని చెప్పారు.

# పేదరికం లేని దేశంగా కేంద్ర బడ్జెట్

మొదటి పేజీ తరువాయి...




రుణ సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఇ, ఎగుమతులు, పెట్టుబడులతో పాటు ఆరు రంగాల్లో సమూల మార్పులు తీసుకోస్తున్నామన్నారు. పిఎం ధన్‌ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకం తీసుకరావడంతో పాటు 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టి పెడుతున్నామని స్పష్టం చేశారు. బిహార్‌లో మకానా బోర్డు ఏర్పాటు చేస్తున్నామని, కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నామని, పత్తి ఉత్పాదకత పెంచేందుకు స్పెషల్ మిషన్ ఏర్పాటు చేశామని, పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్ రంగానికి కొత్త జవసత్వాలు నింపడంతో పాటు ఎంఎస్ఎంఇ లకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అధిక వృద్ధి రేటు సాధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటి అని నిర్మలా సీతారామన్ ప్రశంసించారు. సున్నా శాతం పేదరికమే మా లక్ష్యమని, వికాస్ భారత్‌లో వంద శాతం క్వాలిటీ విద్య ఉంటుందని, 2024-25లో ఎకానమీ వృద్ధి అంచనా 6.4 శాతం, 2025-26కు అంచనా 6.3-6.8 శాతానికి తీసుకెళ్తామన్నారు. సబ్ కా వికాస్‌కు వచ్చే ఐదేళ్లు సువర్ణవకాశం ఉంటుందన్నారు. మేం చేపట్టిన సంస్కరణలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశాలుగా మారాయని, ఆరు రంగాల్లో సమూల మార్పులు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం ఉంటుందని, ఇన్‌ఫ్రా, మధ్యతరగతి ప్రజల వికాసమే లక్ష్యంగా ఐదేళ్ల ప్రణాళిక ఉంటుందని, పప్పుధాన్యాల కోసం ఆరు సంవత్సరాల ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. లాజిస్టిక్ వ్యవస్థగా ఇండియన్ పోస్ట్, పోస్టల్ శాఖకు కొత్త రూపు ఇచ్చేలా ప్రణాళిక, ఈశాన్య రాష్ట్రాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ప్రోత్సాహం, నేషనల్ మ్యాన్‌ఫ్యాక్షరింగ్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులు దిద్దామని, అన్ని ప్రభుత్వ స్కూల్స్ కు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందిస్తున్నామని, పదేళ్లలో ఐఐటిల్లో విద్యార్థుల సంఖ్య రెట్టింపుగా మారిందని, ఐఐటి పాట్నా విస్తరణకు నిర్ణయం తీసుకున్నామని, విద్యారంగంలో ఎఐ వినియోగం తీసుకొస్తున్నామని, ఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లు ఏర్పాటు చేశామని, బిహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఏర్పాటు చేయడంతో రూ.30 వేలతో స్ట్రీట్ వెంటర్స్‌కు క్రెడిట్ కార్డులు ఇచ్చామని, బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం రూపొందించామన్నారు. అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే-కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా, 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సంస్కరణలు అమలు చేసే రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు ఇస్తామని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ఈ క్రమంలో వివిధ శాఖలకు కేటాయింపులు ఇలావున్నాయి. రక్షణ రూ. 4,91,732 కోట్లు, గ్రావిరీణాభివృద్ధి రూ. 2,66,817 కోట్లు,హోం రూ. 2,33,211 కోట్లు, వ్యవసాయ, అనుబంధ రంగానికి రూ. 1,71,437 కోట్లు, విద్య రూ. 1,28,650 కోట్లు,ఆరోగ్య రూ. 98,311 కోట్లు, పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు, ఐటి, టెలికం రూ. 95,298 కోట్లు, విద్యుత్ రూ. 81,174 కోట్లు, వాణిజ్య, పరిశ్రమలు రూ. 65,553 కోట్లు, సామాజిక సంక్షేమం రూ. 60,052కోట్లు, వైజ్ఞానికి విభాగాలకు రూ. 55,679 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఆదాయపన్ను నుంచి 22 శాతం, కేంద్ర ఎక్సైజ్ నుంచి 5 శాతం, జిఎస్టి, ఇతర పన్నుల నుంచి 18 శాతం, కార్పొరేషన్ పన్ను ద్వారా 17 శాతం కస్టమ్స్ ద్వారా, 4 శాతం, అప్పులతో కాని క్యాపిటల్ రిసిప్ట్స్ ద్వారా 1 శాతం, పన్నేతర ఆదాయం 9 శాతం, అప్పులు, ఇతర మార్గాల ద్వారా 24 శాతం ఆదాయం సమకూరుతుందని వివరించారు. వడ్డీ చెల్లింపులకు 20 శాతం,కేంద్ర ప్రభుత్వ పథకాలకు 16 శాతం,కీలక సబ్సిడీలకు 6 శాతం,రక్షణ రంగానికి 8 శాతం, రాష్ట్రాలకు పన్నులు, డ్యూటీల ద్వారా చెల్లింపుల్లో 22 శాతం, ఫైనాన్స్ కమిషన్, ఇతర బదిలీల ద్వారా 8 శాతం, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు 8 శాతం, ఇతర ఖర్చులకు 8 శాతం, పెన్షన్లకు 4 శాతం ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. దాదాపు 140 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తును నిర్దేశిరచే ఈ కేంద్ర పద్దును ఆమె ప్రవేశపెట్టడం ఇది ఎనిమిదోసారి. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనత సాధించారు. అత్యధికసార్లు బడ్జెట్లను ప్రవేశపెట్టిన రికార్డు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ పేరిట ఉంది. ఆయన 10 పద్దులను పార్లమెంట్‌కు సమర్పించారు. ఆ తర్వాత పి.చిదంబరం, ప్రణబ్‌ముఖర్జీ వంటి వారున్నారు. నిర్మలా సీతారామన్ క్రమంగా వారి రికార్డులకు చేరువవుతున్నారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో వరుసగా అత్యధిక బడ్జెట్‌లను ప్రవేశపెట్టిన రికార్డును నిర్మలమ్మ కొనసాగిస్తున్నారు. ఎక్కువసార్లు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళామంత్రి గానే కాకుండా, అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డు కూడా నిర్మలమ్మ ఖాతాలోనే ఉంది. 2020-21లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 162 నిమిషాల పాటు ప్రసంగించారామె. అయితే ఒంట్లో నలతగా ఉండడంతో మరో రెండు పేజీలు మిగిలి ఉండగానే ప్రసంగాన్ని ముగించారు. దీంతో బడ్జెట్ చరిత్రలో ఇదే ఇప్పటివరకు సుదీర్ఘ ప్రసంగంగా కొనసాగుతోంది. అంతకంటే ముందు 2019-20 బడ్జెట్లో భాగంగా 137 నిమిషాల పాటు ఆమె చేసిన ప్రసంగం నిడివిపరంగా రెండో అతిపెద్దది. అంతకుముందు 2003-04బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన జశ్వంత్‌సింగ్ 135 నిమిషాల పాటు మాట్లాడారు. 2024-25 బడ్జెట్ ప్రసంగంలో పెద్ద పద్దును 86 నిమిషాల్లో ( గంట 26 నిమిషాలు) ప్రవేశపెట్టారు. ఆమె బడ్జెట్ ప్రసంగాల్లో అదే అతి చిన్నది. కాగా నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 74 నిమిషాల పాటు ప్రసంగించారు.

# మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్

న్యూఢిల్లీ ఫిబ్రవరి1 (నిఘా న్యూస్): కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్.. మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ ద్వారా తెలంగాణకు జరిగే లబ్దిని వివరించారు. 'ఈ బడ్జెట్ ఎంతో ప్రత్యేకమైంది. పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల కల్పనకు కేంద్రం ప్రాధాన్యం ఇచ్చింది. పేదలు, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులకు ఎంతో మేలు చేసేదిగా ఉంది. రూ.12లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు ఇచ్చి.. మోదీ సర్కార్ ఎంతో గొప్ప నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఆదాయం కోల్పోతున్నప్పటికీ ప్రజల శ్రేయస్సు కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా వేసిన మొదటి అడుగు ఇది. కొవిడ్, ఆ తర్వాత యుద్ధాల కారణంగా చాలా దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నాయి.తెలంగాణకు ఎమిచ్చారని డిబేట్‌లలో కొందరు అంటున్నారు. కేంద్రం అమలు చేసే అన్ని పథకాల్లో తెలంగాణ కూడా భాగస్వామిగా ఉంటుంది. వచ్చే ఐదేళ్లలో ఎంఎస్ఎంఈలకు బడ్జెట్లో రూ.1.50లక్షల కోట్లు కేటాయించారు. ఇందులో తెలంగాణకు కూడా లబ్ది చేకూరుతుంది. రాష్ట్రంలో 10లక్షలకు పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయి. దేశ వ్యాప్తంగా 27 రంగాల్లో స్టార్టప్ కంపెనీలు ఉన్నాయి. వీటి కోసం రూ.10వేల కోట్లతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీని ద్వారా తెలంగాణలో ఉన్న స్టార్టప్ కంపెనీలకు లబ్ది చేకూరుతుంది. 50 ఏళ్ల వరకు వడ్డీ రహిత రుణాలతో తెలంగాణకు కూడా లబ్ది కలుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఏ సంస్కరణలు తీసుకొచ్చినా.. దాని లబ్ది తెలంగాణకి, ప్రజలకు ఉంటుంది. ఇప్పటికే అమలవుతోన్న కేంద్ర ప్రభుత్వ పథకాల పరిధిని, నిధుల వాటాను కూడా బడ్జెట్లో పెంచారు. అర్బన్ స్టేట్‌గా ఉన్న తెలంగాణకు రూ.10వేల కోట్లు రాబోతున్నాయి. రాష్ట్రంలో ఉన్న 125 అర్బన్ లోకల్ బాడీస్‌కు అమృత్ పథకం ద్వారా లబ్ది చేకూరుతుంది. స్వనిధి పథకం కింద రాష్ట్రంలో ఉన్న స్ట్రీట్ వెండర్స్‌కు లబ్ది చేకూరుతుంది. ఇప్పటికే ఈ పథకం కింద రాష్ట్రంలో 7.5లక్షల మంది లబ్ది పొందారు. గిగ్ వర్కర్లకు ఐడీ కార్డులు, పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా కల్పిస్తామని బడ్జెట్‌లో కేంద్రం ప్రకటించింది. దీని ద్వారా రాష్ట్రంలో ఉన్న గిగ్ వర్కర్స్‌కు ఎంతో మేలు జరుగతుంది' అని కిషన్‌రెడ్డి తెలిపారు.

# బీజేపీతో రేవంత్ చీకటి ఒప్పందం

మొదటి పేజీ తరువాయి...



తెలంగాణకు తెచ్చింది అక్షరాల గుండు సున్నా అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన రేవంత్ రెడ్డి బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల ఇవాళ ఈ పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. వరుసగా రెండో ఏడాది తెలంగాణకు చిల్లి గవ్వ కూడా తీసుకురాలేకపోయిన బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ఎంపీలు తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వమైన బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ హక్కులను, జాతి ప్రయోజనాలను కాపాడగలుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చెప్పిన మాట ఈ రోజు మరోసారి గుర్తుకు వస్తుందన్నారు. లోక్ సభలో తెలంగాణ పార్టీ అయినా బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకుంటే జరిగే నష్టం ఏమిటో ప్రజల గమనిస్తున్నారన్నారు. పార్లమెంట్‌లో ప్రాంతీయ పార్టీలకు బలమున్న బిహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు దక్కిన ప్రాధాన్యం చూసి జాతీయ పార్టీలను గెలిపిస్తే తెలంగాణను నిండా ముంచారని ప్రజలకు అర్థం అయ్యిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 30 సార్లు ఢిల్లీకి పోయింది తెలంగాణకు నిధులు తెచ్చేందుకు కాదని, తెలంగాణ నుంచి డిల్లీకి మూటలు మోసేందుకేనని ఈ రోజు తెలిపోయిందన్నారు. కాంగ్రెస్ సీఎంగా ఉంటూ బీజేపీకి గులాంగిరీ చేస్తున్న బడే భాయ్- చోటే భాయ్ అనుబంధంతో తెలంగాణకు నయాపైసా లాభం లేదని తేలిపోయిందన్నారు. తెలంగాణ నుంచి మరో ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు గెలిచినా.. వారితో కూడా రాష్ట్రానికి దక్కింది గుండు సున్నానే అన్నారు. కేవలం ఢిల్లీ బాసులను ప్రసన్నం చేసుకునే పని తప్ప.. ఏనాడూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించిన పాపాన పోలేదన్నారు. కేంద్ర బడ్జెట్‌కు తెలంగాణకు రావాల్సిన వాటా గురించి పోరాడిన దాఖలు లేకపోవడం వల్లనే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కేటీఆర్ మండిపడ్డారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ, కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడితే తెలంగాణకు నిధులు తేస్తామంటూ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ గెలిచినా, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు ఒక్క నయా పైసా తీసుకురాలేకపోయారన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు తమ రాష్ట్రాలకు నిధుల వరద పారిస్తుంటే.. తెలంగాణ బీజేపీ ఎంపీలు, నిస్సహాయ మంత్రులు చేతకాని దద్దమ్మల్లా వ్యవహరిస్తున్నారు. తెలంగాణకు నిధులు తేలేని బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.


# 75 ఏళ్లలో ఏనాడూ ఇలాంటి బడ్జెట్ చూడలేదు

మొదటి పేజీ తరువాయి...

బడ్జెట్ అని చెప్పారు. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరమన్నారు. రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకమన్నారు. దీనితో తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా అవనుందని తెలిపారు. గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేని విధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది అని వెల్లడిరచారు. 2027 నాటికి అమెరికా, చైనా తరువాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే దిశగా బడ్జెట్‌ను రూపకల్పన చేశారన్నారు. పత్తి, పప్పు దినుసులు పండిరచే రైతులకు లాభదాయకమైన బడ్జెట్ అని అన్నారు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనమిది అని అన్నారు. ఇది సంక్షేమ బడ్జెట్- ప్రజల పెన్నిధి నరేంద్రమోదీ అని కొనియాడారు. ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బడ్జెట్‌పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలని హితవుపలికారు. కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్ ఉత్పత్తుల ధరలను భారీగా తగ్గబోతున్నాయని ఎలక్ట్రిక్ వాహనాలపై ధరలు కూడా తగ్గబోతున్నాయని తద్వారా కాలుష్యం తగ్గే అవకాశముందన్నారు. కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు వాడుతున్న ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించడంవల్ల ఆయా రోగాలకు చికిత్స వ్యయం చాలా వరకు తగ్గే అవకాశముందన్నారు. ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంతో పాటు వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలను బ్యాలెన్స్ చేసే బడ్జెట్ ఇది అని తెలిపారు. ఈ బడ్జెట్ రైతులకు వరమన్నారు. 7.7 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పేరిట రుణాలివ్వడమే లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయమని అన్నారు. తెలంగాణలోని దాదాపు 50 లక్షల మంది రైతులకు రూ.5 లక్షల వరకు బ్యాంకుల ద్వారా రుణం లభించే అవకాశముందన్నారు. ప్రైవేట్ వ్యాపారస్తుల, దళారుల వద్ద చేయిచాపే దుస్థితి లేకుండా చేసేందుకు కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారన్నారు. తక్షణమే తెలంగాణలోని రైతన్నలంతా ఈ కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరు కోసం దరఖాస్తు చేసుకుని లబ్ది పొందాలని కోరారు. వివిధ రకాల పంట ఉత్పత్తులను పెంచి రైతులను అధిక ఆదాయం తెచ్చేలా చేసేందుకు నూతనగా 'ధన ధాన్య క్రుషి యోజన పథకంను ప్రవేశపెట్టడం హర్షణీయమన్నారు. పప్పు దినసుల కోసం ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో పాటు జాతీయ పత్తి కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో తెలంగాణలో పత్తి, పప్పు దినుసులు పండిస్తున్న రైతులకు అధిక ప్రయోజనాలు కలిగే అవకాశం రావడంతో పాటు గిట్టుబాటు ధర పెరిగే అవకాశముందని వెల్లడిరచారు. ఉపాధి అవకాశాలను పెంచి యువతను వ్యాపార, పారిశ్రామికవేత్తలను చేసేందుకు బడ్జెట్‌లో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలు, వ్యాపారులకు రుణ పరిమితిని పెంచడం ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు. ఎంఎస్ఎంఈ రుణాలను రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంచడంతో పాటు స్టార్టప్‌లకు రూ.20 కోట్ల వరకు రుణాలిస్తామని బడ్జెట్‌లో పేర్కొనడం ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం కలగబోతోందన్నారు. విద్యుత్ రంగంలో పెను మార్పులు తీసుకొచ్చి ప్రజలకు చౌక ధరకే కరెంట్‌ను అందుబాటులోకి తెచ్చే విధంగా బడ్జెట్‌ను రూపొందించడం గొప్ప విషయమన్నారు. గ్రామాల్లో వలసలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలను బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ పట్టణాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం సంతోషంగా ఉందన్నారు. పట్టణాభివృద్ధికి నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న కృషిలో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని కోరారు.

## తెలంగాణకు
# కేంద్రం గుండు సున్నా

మొదటి పేజీ తరువాయి...



పెరుగుతుందని, గోదావరి జలాలను తరలించడంతో పాటు మూసీ నది జలాలను శుద్ధి చేస్తే ఈ సమస్య తలెత్తకుండా ఉంటుందని కేంద్రానికి ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని కూడా కేంద్రం పట్టించుకోలేదు. రీజినల్ రింగ్‌రోడ్డుకు చేయూత, మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగినా కేంద్రం ఈ ప్రతిపాదనలను పెడ చెవిన పెట్టింది. ఏటా కేంద్రం నుంచి పన్నుల వాటాతో పాటు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌ల నిధులు రాష్ట్రాలకు అందుతాయి. కేంద్రం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి రాష్ట్రాలకిచ్చే సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ నిధులు వస్తాయి. ఇవి దేశంలోని ప్రతీ రాష్ట్రానికి కేంద్రం నుంచి అందేవే. కొత్తగా తెలంగాణకంటూ కేంద్రం బడ్జెట్‌లో చేసిన మేలు ఏం లేదు. ఒక్కమాటలో చెప్పాలంటే, తెలంగాణకు దక్కింది గుండు సున్నా అని సిఎం రేవంత్ అన్నారు. రాష్ట్ర కేంద్ర బడ్జెట్, రాష్ట్ర ప్రతిపాదనలు, తదితర అంశాలపై సీఎం సవిరీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బడ్జెట్ 2025-26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ఫైనాన్స్ డిపార్ట్ మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం. బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సవిరీక్షించారు.

## వ్యవసాయం...
# వైద్య రంగాలకు పెద్దపీట

న్యూఢిల్లీ ఫిబ్రవరి1 (నిఘా న్యూస్): వికసిత్ భారత్ లక్ష్యంగా 2025-2026 ఆర్థిక సంవత్సర బడ్జెట్- రూపొందించామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. పార్లమెంట్లో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం ఆమె విరీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది బడ్జెట్‌లోవ్యవసాయ, వైద్య రంగాలకు పెద్దపీట వేశామని తెలిపారు. విద్యారంగానికి కూడా భారీగా కేటాయింపులు చేశామన్నారు. ఇందులో ముఖ్యంగా 6 రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చాంమని స్పష్టం చేశారు.అలాగే.. ఇన్‌కమ్ ట్యాక్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చామని.. పన్నుల విధానాన్ని మరింత సులభతరం చేశామని తెలిపారు. రూ.12 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న ఉద్యోగులకు ఊరట కల్పించామన్నారు. ఇన్ కమ్ ట్యాక్స్ పెంపుతో మిడిల్ క్లాస్ వర్గాలకు మేలు జరుగుతోందని పేర్కొన్నారు. రూ.8 లక్షల వార్షికాదాయం ఉన్నవారు ఇప్పటి వరకు రూ.30 వేలు పన్ను కట్టేవారని, ఇకపై ఏమి కట్టనక్కర్లేదని క్లారిటీ ఇచ్చారు. వ్యవసాయ రంగానికి అన్ని విధాలుగా అండగా ఉన్నామని.. విత్తనం నుంచి మార్కెట్ వరకు అన్ని రకాల మార్పులకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. పెట్టుబడి సాయం, రుణాలు, కొత్త వంగడాల సృష్టి.. ఇలా అనేక రకాలుగా రైతుకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని మరింత మెరుగు పర్చామన్నారు. ఈ బడ్జెట్లో విద్యుత్ తయారీ, పంపిణీలో సంస్కరణలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. పెరుగుతోన్న అవసరాలకు తగినట్లు విద్యుదుత్పత్తి, పంపిణికి ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. వేతన జీవులకు భారీ ఊరట కల్పిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌లో కీలక ప్రకటన చేశారు. కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు ఎలాంటి పన్నూ చెల్లించనక్కర్లేదని వెల్లడిరచారు. దీనివల్ల అదనంగా కోటి మందికి పైగా ప్రజలకు పన్ను భారం నుంచి ఊరట లభించిందని తెలిపారు. ఆదాయ పన్ను శ్లాబుల సవరణలతో ప్రజల చేతుల్లో సరిపడా డబ్బులు ఉండేలా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో రూ.8 లక్షల ఆదాయం ఉన్నవారు ఇప్పటివరకు రూ.30వేలు పన్ను కట్టేవారు. ఇకపై ఏవిరీ కట్టనక్కర్లేదు. అలాగే మిగతా శ్లాబుల్లో ఉన్నవారికీ ఊరట కల్పించాం. రూ.12 లక్షల వరకు ఆదాయంపై రిబేట్ పెంపుతో కోటి మందికి పైగా ప్రజలు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని నిర్మలమ్మ వెల్లడిరచారు. 'ఆర్థికవ్యవస్థలోని ప్రతీ అంశాన్నీ స్పృశించేలా బడ్జెట్‌ను రూపొందించాం. ఖర్చు చేసే ప్రతీ రూపాయి విషయంలో అత్యంత వివేకంతో వ్యవహరించాం. వ్యవసాయ రంగానికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నాం. విత్తనం నుంచి మార్కెట్ వరకు అన్నిరకాల మార్పులకు శ్రీకారం చుట్టాం. పెట్టుబడి సాయం, రుణాలు, కొత్త వంగడాల సృష్టి, ఇలా అనేక రకాలుగా రైతులకు మద్దతు ఇస్తున్నాం. చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని మరింత మెరుగుపరిచాం. ఈ బడ్జెట్‌లో విద్యుత్ తయారీ, పంపిణీలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. పెరుగుతున్న అవసరాలకు తగినట్లు విద్యుదుత్పత్తి పంపిణీకి ప్రాధాన్యమిచ్చాం. అవసరమైన మూలధన వ్యయం కల్పించాం అని ఆర్థిక మంత్రి వివరించారు.

## బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుంది

మొదటి పేజీ తరువాయి...

కానీ ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తున్నదని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. బడ్జెట్‌లోని సానుకూల అంశాలు, లోపాల ప్రస్తావన ఎత్తకుండా రాహుల్‌గాంధీ నేరుగా 'బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ లా బడ్జెట్ ఉంది' అని వ్యాఖ్యానించారు. అయితే మరోవైపు ప్రధాని నరేంద్రమోదీ మాత్రం బడ్జెట్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ బడ్జెట్‌ను దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షల బడ్జెట్‌గా అభివర్ణించారు. ఈ మేరకు ప్రధాని మోదీ ఒక వీడియో ప్రసంగాన్ని విడుదల చేశారు.

## కేసీఆర్ అంటే హిస్టరీ.. రేవంత్ అంటే లాటరీ: కేటీఆర్

వికారాబాద్, ఫిబ్రవరి1 (నిఘా న్యూస్): కేసీఆర్ అంటే హిస్టరీ.. రేవంత్ అంటే లాటరీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. టికెట్ కొనకుండా లాటరీ గెలిచినోడు రేవంత్ రెడ్డి. తప్పిదారి అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం అయిండు.. ఇక ఆగుతలేడు అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. పరిగి నియోజకవర్గంలోని దాస్యా నాయక్ తండాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం కేటీఆర్ మాట్లాడారు. మా భూములు మాకే కావాలని ఇవాళ లగచర్లలో గిరిజన రైతులు కొట్లాడుతున్నాం అంటే మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు. రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయి. ఇంకో నాలుగేండ్లకు ఎన్నికలు వచ్చినప్పుడు మీ దయ ఎవరికి ఉంటే వాళ్లు గెలుస్తారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు కామన్. ఇవాళ రాష్ట్రం ఏర్పడ్డాక 10 ఏండ్లు పాలించం. కేసీఆర్ చంటి పిల్లను సాదుకున్నట్లు తెలంగాణను సాదుకున్నాం.. అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపాం. తండాలను గ్రామపంచాయతీలు చేశాం. కొత్త మండలాలు, కొత్త రెవెన్యూ డివిజన్లు, జిల్లాలు ఏర్పాటు చేసుకున్నాం. పరిపాలన ఫలాలు మీ ముంగిటకు రావాలని వికేంద్రీకరణ చేసుకున్నాం అని కేటీఆర్ తెలిపారు.

# మాజీ కార్పొరేటర్ నెమలి సురేష్ వర్ధంతి వేడుకలు



**మల్లాపూర్, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** మాజీ కార్పొరేటర్ నెమలి సురేష్ ఆరవ వర్ధంతి కార్యక్రమం శనివారం మల్లాపూర్ డివిజన్ లోని ఎస్ వి నగర్ కాలనీ నెమలి సురేష్ విగ్రహం దగ్గర సూర్య చంద్ర యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ కార్పొరేటర్ నెమలి సురేష్ చేసిన సేవలు ప్రజలు ఎప్పుడు మర్చిపోరు అని పేర్కొన్నారు. నాచారం డివిజన్ కార్పొరేటర్ గా కొనసాగినన్నాళ్లు అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉన్నారని నాచారం మల్లాపూర్ ప్రజల్లో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. ఆయన మరణించి ఆరు సంవత్సరాలైనా ఆయన చేసిన సేవలు ఇప్పటికి గుర్తు పెట్టకపోవడం అభినందనీయమన్నారు.

# శ్రీ షిరిడీ సాయి పాఠశాలలో గ్రీన్ డే నిర్వహణ



**కోరుకొండ, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** కోరుకొండ శ్రీ షిరిడీ సాయి స్కూల్ లో శుక్రవారం గ్రీన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పచ్చని ఆకుకూరలు, కాయ గూరలతో శాఖాహారం అలవాటు చేసుకోవాలని ఉద్దేశంతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్టూడెంట్స్ అందరూ పచ్చని దుస్తులు ధరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అధినేతలు జి ఎల్ పద్మావతి ఎస్.శ్యామల, ఉపాధ్యాయులు రాజా, సచిన్, మస్తాన్, రమ్య, సుశీల మహేశ్వరి, జ్యోతి, జ్యోతిక కళ్యాణి, చంద్రిక, సత్య దివ్య తదితరులు పాల్గొన్నారు.

# యూనిసెన్ పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్




**పహాడీషరీఫ్, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** జల్పల్లి మున్సిపాలిటీ పరిధి షాహిన్ నగర్ లోని యూనిసెన్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. కమ్మని పలు రకాల వంటకాలను తయారు చేసి స్థానిక పాఠశాలలో ప్రదర్శించారు. పాఠశాలలో నిర్వహించిన ఈ ఫుడ్ఫెస్టివల్ కార్యక్రమంలో సుమారు 100 మంది పేరెంట్స్ వివిధ రకాల ఆధునిక, సాంప్రదాయ వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సోహెల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. జంక్ ఫుడ్ తింటూ పోశకాలున్న ఆహారాన్ని మర్చిపోతున్న ప్రస్తుత తరుణంలో సాంప్రదాయ వంటకాల ప్రాధాన్యతను తెలిపేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఎంఐఎం ఇన్చార్జి హైమద్ సాది, మాజి కౌన్సిలర్లు హసన్ షా ,షేక్ అలీమ్, మహ్మద్ భాయి, ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అండ్ బి రోడ్డు పనులు పరిశీలించిన జ్యోతుల నవీన్



**జగ్గంపేట, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామం నుండి జగ్గంపేట మండలం రామవరం గ్రామం వద్ద ఉన్న నేషనల్ హైవే ని కలుపుతూ 11 కిలోమీటర్లు 29 కోట్ల రూపాయలతో డబల్ రోడ్డు నిర్మాణం పనులు శరవేగంగా సాగుతున్నాయి. శనివారం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ పనులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు దృఢంగా వెయ్యాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తామరాడ వద్ద పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ 20 లక్షల రూపాయలతో నిర్మాణం చేస్తున్న సిమెంట్ రోడ్ల పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, వీరం రెడ్డి కాశిబాబు, చదరం చంటిబాబు, అనుకూల శ్రీకాంత్, జ్యోతుల రాంబాబు, కాళ్ల వెంకటేష్, దేవరపల్లి మూర్తి, బస్వా చిన్నబాబు, గంధం ఈశ్వరరావు, గోడే దొరబాబు, గొల్లపల్లి సూరిబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిగా అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

## ఎమ్మెల్సీ బరిలో బిజెపి బీఆర్ఎస్ స్వతంత్ర అభ్యర్థుల పోటీ



**కరీంనగర్, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి పోటీ చేయనున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ అధికారికంగా ప్రకటించారు. బిజెపి అభ్యర్థిగా అంజిరెడ్డి పేరు ప్రకటించగా, కాంగ్రెస్ నుంచి నరేందర్ రెడ్డి పోటీ ఎదుర్కోనున్నారు. అయితే టిఆర్ఎస్ నుంచి సర్దార్ రవీందర్ సింగ్ పేరు వినిపిస్తోంది. కానీ అధికారికంగా ఇంకా ప్రకటించలేదు. అయితే కాంగ్రెస్ అభ్యర్థిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి పేరు ఉంటుందని 'కలం నిఘా' మీడియా ముందే ప్రకటించింది. సంచలన వార్తలు అందించడంలో ముందుండే కలాం నిఘా మీడియా రాజకీయ వార్తలు అందించడంలో తీవ్రంగా కృషి చేస్తుంది. కాంగ్రెస్ అభ్యర్థిగా కొన్నాళ్ల నుంచి ఎవరు ఉంటారని అని పార్టీ నాయకులు తీవ్రంగా చర్చించుకున్నారు. అయితే గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీగా పనిచేసిన జీవన్ రెడ్డి మరోసారి పోటీ చేస్తారని అన్నారు. కానీ జీవన్ రెడ్డి బరిలో లేరని పార్టీకి చెందిన కొందరు ముఖ్య నాయకులు ప్రకటించారు. దీంతో ప్రసన్న కుమార్ వంటి వారి పేర్లు కూడా వినిపించాయి. మరికొందరు కాంగ్రెస్ తరపున పోటీ చేయడానికి దరఖాస్తు చేసుకున్నారు. కానీ అన్నిటిని పరిశీలించిన తర్వాత చివరగా నరేందర్ రెడ్డి పేరును అధికారికంగా ప్రకటించారు. అల్ఫోర్స్ విద్యా సంస్థలను నెలకొల్పి ఉత్తర తెలంగాణలో గుర్తింపు తెచ్చుకున్న ఆయన ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉంటే గెలిచే అవకాశం ఉందని పార్టీ అధిష్టానం భావించింది. మరోవైపు నరేందర్ రెడ్డి ఎప్పటినుంచో కాంగ్రెస్ కు అండదండగా ఉంటూ వస్తున్నారు. గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులను కలిసిన నరేందర్ రెడ్డికి ఎంపీ టికెట్ ఇస్తారని అనుకున్నారు. కానీ ఆ తర్వాత వెళ్లి చాలా రాజేందర్ కు టికెట్ ఇచ్చారు. అయితే ఇప్పుడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో ఆయన బరిలో ఉంటే ఖచ్చితంగా విజయం సాధిస్తారని నమ్ముతున్నారు. ఇప్పటికే విద్యారంగంలో ఎన్నో విజయాలు సాధించిన ఆయన ఇప్పుడు పట్టభద్రుల మద్దతును పొందుతారని చర్చించుకుంటున్నారు. అయితే బిజెపి తరఫున పోటీ చేసే అంజిరెడ్డి నుంచి ఎలాంటి పోటీ ఉంటుందోనని అంటున్నారు. మరో వైపు బీఆర్ఎస్ నుంచి బలమైన అభ్యర్థిని ప్రకటిస్తేతీవ్రంగా పోటీ ఉండే అవకాశం ఉంటుందని చర్చించుకుంటున్నారు. వీరితోపాటుకొందరుస్వతంత్రులువిద్యావంతులు కూడా బరిలో నిలుచున్నారు.

# మాదిగ డప్పుల ప్రదర్శనతో ప్రభుత్వం దిగి రావాలి



- లక్షల డప్పులు, వేల గొంతుకలను జయప్రదం చేయండి
- జగద్గిరిగుట్టలో ఎం జె ఎఫ్ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన
- ఎం జె ఎఫ్ కుత్బుల్లాపూర్ అధ్యక్షులు పి.గణేష్

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 7న ఎల్బీ స్టేడియం వద్ద జరిగే లక్ష డప్పులు, వేల గొంతుకల ప్రదర్శనలో మాదిగలు, వర్గీకరణకు అనుకూలంగా ఉన్న యావత్ ప్రజానీకంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చేలా దిగ్విజయం చేయాలని మాదిగ జర్నలిస్ట్ ఫోరం ప్రతినిధులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ వద్ద మాదిగ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్, ఎం జె ఎఫ్ నాయకులు కొలెపాక వెంకట్ మాదిగ ప్రదర్శనకు తరలి వెళ్లేందుకు తన వంతుగా 10 డప్పులను బహుకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ న్యాయమైన ఎస్సీ వర్గీకరణపై 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం సుప్రీంకోర్టు ఇచ్చిన గ్రీన్ సిగ్నల్ ను కొంతమంది వర్గీకరణ వ్యతిరేక శక్తులు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు ఈనెల 7న నగరంలో జరిగే మహా పదర్శనకు ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని కోరారు. అంతకు ముందు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ ఫోరం డప్పు రామస్వామి, ఎం జె ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల బాబు, జాతీయ నాయకులు ముక్కర్ల లాలయ్య, కొలెపాక వెంకట్, మేడ్చల్ జిల్లా కన్వీనర్, జోగు వెంకట్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు పి.గణేష్, నాగేశ్వర్ రావు, శ్రీశైలం, రాగల ఆనంద్, డి.రమేష్, రవీందర్, స్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు దేశపాక లింగయ్య, బి.యాదగిరి, అల్వాల భాస్కర్, డి.మల్లేష్, అనిల్ చెవిటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేట లారీ ఓనర్స్ నూతన కార్యవర్గం

- గౌరవ అధ్యక్షుడిగా మారిశెట్టి రాధాకృష్ణ
- ప్రెసిడెంట్ గా దవులూరి ఈశ్వరరావు నియామీకం



**జగ్గంపేట, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** జగ్గంపేట లారీ ఓనర్స్ కల్చరల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు సంఘం భవనంలో ఏకగ్రీవంగా జరిగాయి. గౌరవ అధ్యక్షుడిగా మారిశెట్టి రాధాకృష్ణ, ప్రెసిడెంట్ దవులూరి ఈశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో వారిని పలువురు పూల మాలతో అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మారిశెట్టి రాధాకృష్ణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని మాకు ఈ అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ కు ఏ సమస్యలు లేకుండా పనిచేస్తామని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ సహకారంతో మా అసోసియేషన్ ను మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని అన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం వివరాలు వైస్ ప్రెసిడెంట్ గా మందపాటి కృష్ణ వర్మ, సెక్రటరీగా సిగిరెడ్డి రాంబాబు, జాయింట్ సెక్రటరీలుగా సుంకర శ్రీనివాసరావు, కొలుకులూరి వెంకటరమణ రాజు, ట్రెజరర్లుగా మారిశెట్టి గణేష్ రావు, నడింబిల్లి సుబ్బరాజు ఆర్గనైజింగ్ సెక్రటరీగా గండి సూర్య చక్రధర్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా భూపతి ఆంజనేయరాజు, పులి వెంకటరాజు, కొల్లి చిన్న, పెండ్యాల సతీష్, నడింబిల్లి శ్రీను, గొల్లపల్లి సత్యనారాయణ, జ్యోతుల వెంకటరమణ, యర్రవరపు గంగాధర్, మరుకుర్తి దుర్గ, పిడిమి శివ, పుర్రె శ్రీనివాస్ నియమించబడ్డారు.

# పెన్షన్ల పంపిణీలో మంత్రులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** శ్రీ కాళహస్తి నియోజకవర్గం ఊరందూరు గ్రామం నందు శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి స్వగృహానికి వచ్చిన మంత్రులు అనగాని సత్య ప్రసాద్ ఆనం రామనారాయణ రెడ్డి విచ్చేసిన మంత్రులకు బొజ్జల సుధీర్ రెడ్డి అల్పాహారం ఏర్పాటు చేసారు. మంత్రులు ఆనం రాంనారాయణ రెడ్డి, అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ బొజ్జల గోపాల కృష్ణారెడ్డితో కలిసి పని చేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. ఇంటికి వచ్చిన మంత్రులకు కలంకారి శాలువాతో సత్కరించిన బొజ్జల కుటుంబ సభ్యులు. ఊరందూరు ఎస్సీ కాలనీ నందు ప్రభుత్వం అందిస్తున్న సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి. పెన్షన్లు పంపిణీ సమయంలో పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూడటం సంతోషంగా ఉందని, ఇదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల కోసం మరిన్ని పథకాలు ప్రవేశ పెడతారని తెలిపిన రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ చెంచయ్య నాయుడు దుర్గాప్రసాద్ కాసరం రమేష్ ముందాజి నాయుడు వినయ్ ప్రవీణ్ బాలాజీ ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.



శ్రీశైలం దేవస్థానంలో శాశ్వత అన్నప్రసాద పథకానికి లక్ష రూపాయల విరాళం అందజేసిన మల్కాజ్గిరి వాస్తవ్యులు ఎ.వివేక్, ఈ మొత్తాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి జి.స్వాములుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రంను అధికారులు అందజేశారు.

*-శ్రీశైలం, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):*

# హైమాస్ట్ లైట్లు ప్రారంభించిన కార్పొరేటర్ గీత



**చిలుకానగర్, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ డివిజన్ లో కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత వివిధ కాలనీలలోని 13 ప్రాంతాలలో మినీ హైమాస్క్ లైట్లు ప్రారంభించారు. అనంతరం ఆ కాలనీలలో కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి మినీ హైమాస్ట్ లైట్లు ప్రారంభించడం జరిగింది. కార్పొరేటర్ గీత మాట్లాడుతూ డివిజన్ లో ముఖ్యమైన చౌరస్తాలలో చీకటిగా ఉన్న ప్రాంతాలలో ఈ మినీ హై మాస్ట్ లైట్లు ఏర్పాటు చేశామని బస్తీలలో కాలనీలలో ముఖ్యంగా మహిళలకు ఆడపిల్లలకు రాత్రిపూట ఆకతాయిలతో ఇబ్బంది పడకుండా ఉండాలన్న ఉద్దేశంతో లైట్లను ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు వి.బి.నరసింహ ఎద్దుల కొండలరెడ్డి, బాణాల నారాయణరెడ్డి, కొండ జగన్ బింగి శ్రీనివాస్, మహమూద్, ముద్దం శ్రీనివాస్ యాదవ్ మగ్గం బాబా రఫీ,బొల్లం లక్ష్మణ్, దేవేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వికాస్, కౌశిక్, అశోక్ చారి, మల్లారెడ్డి, కమలాకర్, నరసింహ చారి, వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి జలమండలి ఎండి హామీ

### వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన



**హబ్సిగూడ, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ చేతన శనివారం జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రామ్ రెడ్డి నగర్, సాయి చిత్ర నగర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పనులు పూర్తి త్వరగా చేయాలని డివిజన్ లో మంచినీటిలో మురుగునీటి కలుషిత జలాల కలవకుండా తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఎండి అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ సమస్యల్ని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అవసరమైతే డివిజన్లో పర్యటించి సమస్యలను స్వయంగా పరిశీలించి త్వరితగతిన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారని కార్పొరేటర్ కు తెలిపారు.

# ఇంటింటికి తిరిగి.. బాధితులను ఆదుకుంటున్న కేఎల్ఆర్



**మహేశ్వరం, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అండగా ఉంటున్నారు. మహేశ్వరం మండల పర్యటనలో లక్ష్మారెడ్డి. కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచారు. ఈ మధ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి చనిపోయిన పోరండ్ల గ్రామానికి మదిలాపురం శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆర్థిక సహాయం చేయటమే కాకుండా, పిల్లల చదువుకు భరోసా, శ్రీనివాస్ ముదిరాజ్ భార్య లావణ్యకు ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు కేఎల్ఆర్. కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన కిచ్చెన్నకు పోరండ్ల సహా నియోజకవర్గ క్యాడర్ కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు. కందుకూరు మండలం కేంద్రంలో ఓ దివ్యాంగురాలు, లక్ష్మారెడ్డిని కలిసి కుటుంబ పరిస్థితిని వివరించారు. ఎంకామ్, బీఎడ్ పూర్తి చేసిన ప్రేమలత కి తగిన ఉద్యోగం వచ్చేలా సంబంధిత కంపెనీల ఉద్యోగులతో మాట్లాడాలని పీఏను ఆదేశించారు.



ఇల్లందు ఏరియా సింగరేణిలో 41 సంవత్సరాల సర్వీసుని అందించి పదవి విరమణ పొందిన ఎస్ఓ టు జిఎం బోల్లెం వెంకటేశ్వర్లును సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్.

*-ఇల్లందు, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):*

# బిఆర్ఎస్ నేత నాదమయ్య మృతి

### రావుల చంద్రశేఖర్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాళులు



**పెబ్బేరు, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు నాదమయ్య గుండెపోటుతో శనివారం ఉదయం మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ రాజ్యసభ సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన నాయకుడిని కోల్పోవడం దురదృష్టకరమని అన్నారు.ఆయన మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు పార్టీ మండల అధ్యక్షులు వనం రాములు, కర్రెస్వామి, రాజశేఖర్, శంకర్ నాయుడు, ఎల్లారెడ్డి, విశ్వరూపం,వడ్డే రమేష్, ఎండి మజీద్, చిన్న ఎల్లారెడ్డి, ఆంజనేయులు, జగన్నాథం నాయుడు,పాతపల్లి గోవిందు పాల్గొన్నారు.



ఇల్లందు మండల ఆదివాసీ నాయకులు సూర్నపాక హనుమంతురావు- లక్ష్మి ల ఏకైక పుత్రుడు సందీప్ వివాహ ఆహ్వాన పత్రికను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్యకు అందజేసిన ఆదివాసి నాయకులు, సూర్నపాక హనుమంతరావు, చీమల మల్లేష్ రఘు తదితరులు పాల్గొన్నారు.

*-ఇల్లందు, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):*

# పెబ్బేరు మండలానికి కోటి 20 లక్షల నిధులు మంజూరు

### హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు



**పెబ్బేరు, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలానికి కోటి 20 లక్షల నిధులు మంజూరు కావడం హర్షించదగ్గ విషయమని పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి పెబ్బేరు మండల పరిధిలోని పలు గ్రామాలకు నిధులు మంజూరు చేశారని పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పెబ్బేరు మండల పరిధిలోని గ్రామాలకు ఎస్సీ,ఎస్టీ లోకేషన్ లో సిసి రోడ్స్ అండ్ చైన్ లైట్స్ ద్వారా కోటి 20 లక్షల దాకా నిధులు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డికి మండల కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్,సురేందర్ గౌడ్,గంధం రంజిత్ కుమార్,యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ పోటీలలో మత్స్య కళాశాల విద్యార్థుల ప్రతిభ



**పెబ్బేరు, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి జాతర సందర్భంగా నిర్వహించినటువంటి ఉమ్మడి పెబ్బేరు మండల స్థాయి వాలీబాల్ పోటీలలో మత్స్య కళాశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచి తృతీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థులను కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ నాగలక్ష్మి,ఓఎస్ఏ డాక్టర్ భాను ప్రకాష్ లు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలలో రాణించినవారు అన్ని రంగాలలో ముందు ఉంటారని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఫిజికల్ డైరెక్టర్ దామోదర్, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్,శివకుమార్, సర్వేష్ పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల్లో ఇంటి పన్నుల భారాన్ని తగ్గించాలి

### సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్



**వైరా, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** వైరా మున్సిపాలిటీలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులకు పూర్తి చేయాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తీసుకోవాలని, ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేపించి వెంటనే పనులు ప్రారంభించి ప్రజా ధనం వృదా కాకుండా చూడాలని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు డిమాండ్ చేశారు. శనివారం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శుల సమావేశం బొంతు సమత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ ఏర్పాటు వల్ల ప్రజలకు జరిగిన ప్రయోజనం ఏమీలేదని, మున్సిపాలిటీ పేరుతో ఇంటి పన్నులు పెంచి ప్రజలపై భారాలు పెంచారని, ఉపాధి అవకాశాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మున్సిపాలిటీల్లో ఎటూ చూసినా మొండి గోడలు దర్శనం ఇస్తున్నాయని, బిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో 30 కోట్లతో ప్రారంభించిన అభివృద్ధి పనులు ఒక్కటి కూడా పూర్తి కాకుండానే మున్సిపాలిటీ పాలకవర్గం సమయం ముగిసిందని, ప్రారంభించిన అభివృద్ధి పనులన్నింటినీ పూర్తి చేసి ప్రజా ధనం వృదా కాకుండా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చూడాలని కోరారు. అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, విధి లైట్లు తదితర స్థానిక సమస్యలు పరిష్కరించాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, పింఛన్ల తోపాటు అన్ని సంక్షేమ పథకాలు అన్నింటినీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు హరి వెంకటేశ్వరరావు, గుడిమెట్ల రజిత, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, అనుమోలు రామారావు, రాచబంటి బత్తిరన్న, సంక్రాంతి నర్సయ్య, గుడిమెట్ల మోహన్ రావు, గుమ్మా నరసింహారావు, షేక్ నాగుల్ పాషా, కామినేని రవి, తోట కృష్ణవేణి, శాఖా కార్యదర్శులు ఓర్పు సీతారాములు, పాపగంటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


# పాకాల మండలంలో ఎన్టీఆర్ భరోసా పంపిణీ



**చంద్రగిరి, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ఉప్పరపల్లి పంచాయతీ సూరినేని వారిపల్లెలో చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని అన్న నియోజకవర్గంలో ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి కార్యకర్తలు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేయాలని సూచించారు. శనివారం ప్రభుత్వం పింఛను పంపిణీ ప్రతిష్టాత్మకంగా చేపట్టింది.అందులో భాగంగా సూరినేని వారిపల్లెలో ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్ పంపిణీ చేసిన గ్రామస్తులు, టిడిపి నాయకులు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా మాజీ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కొంగర బాలాజీ,రైతు నాయకుడు, కె.వానాద్రి నాయుడు, యాదవ సంఘం నాయకుడు పి.సుబ్రహ్మణ్య యాదవ్, పాకాల మండలం నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పి.కృష్ణయ్య,కె.సుబ్బా నాయుడు, డి.బాలాజీ శెట్టి,మురళి, కర్ణ,( గామస్తులు పాల్గొన్నారు. అలాగే కావలి వారిపల్లి పంచాయతీ లింగనపల్లెలో కొత్త వితంతు పెన్షన్ జే.నారాయణరెడ్డి మరణించడంతో వారి సతీమణి జె.రాధమ్మకి వితంతు పెన్షన్ టిడిపి చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సావిత్రి, స్థానిక నాయకుల సమక్షంలో ఇవ్వడం జరిగింది. ఇది మంచి ప్రభుత్వం అనడానికి నిదర్శనం అని పేర్కొన్నారు. భర్త మరణించిన మరుసటి నెలకే పెన్షన్ ఇప్పించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి పెన్షన్ అభ్యర్థి జె.రాధమ్మ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ బషీర రూపేష్ లక్ష్మి జగదీష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పాకాల విద్యుత్ శాఖలో లంచావతారాలు

- విద్యుత్ నిర్లక్ష్యంతో ఎన్ని పోతున్న పంటలు
- పట్టించుకోని నేతలు అధికారులు




**చంద్రగిరి, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం లోని విద్యుత్ శాఖ అధికారుల రైతుల సమస్యలు చెప్పిన అంటి అన్నట్లు చూసి చూడనట్లుగా పాకాల విద్యుత్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ వారి నిలువెత్తు నిర్లక్ష్య వైఖరితో వ్యవసాయ,గృహ వినియోగదారులు మండలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు విద్యుత్ సమస్యలు విద్యుత్ అధికారులకు, సిబ్బందికి చెప్పాలంటే భయపడే పరిస్థితి పాకాల మండలంలో నెలకొంది.సమస్య దేవుడెరుగు సమస్య చెప్పాలంటే భయపడుతున్న రైతులు. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయాలు ఒక వైపు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో రైతులు తీవ్ర నష్టాన్ని చవి చూడాల్సి వస్తోంది. తరచూ షార్ట్ సర్క్యూట్స్ కావడం ట్రాన్స్ఫార్మర్లు,బోరు మోటర్లు స్టార్టర్లు కాలిపోవడం జరుగుతున్నాయి. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ అంటే మరింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. విద్యుత్తు లైన్లు తనిఖీ చేయకపోవడం, లైన్లో వెంబడి చెట్లను తొలగించక పోవడం చెట్ల కొమ్మల మధ్యలోనే 11కెవి విద్యుత్ లైన్లు వెళుతుండటం, అధికారులు తమకు ఏమీ పట్టినట్లు వ్యవహరించడంతో అన్నదాతలు తీవ్ర ఇక్కట్లు పడాల్సి వస్తోంది. అధికారుల పనితీరుతో పాకాల మండలంలో రైతులు నిత్యం దయనీయ స్థితిని ఎదుర్కొంటున్నారు. సూరినేనిపల్లికి చెందిన భాస్కర్ నాయుడుకు చెందిన వ్యవసాయ బోరుకు వచ్చే విద్యుత్ వైరు కాలిపోయి మూడు నెలలు కావస్తోంది, రైతు అధికారులకు ఫిర్యాదు చేస్తే కేబుల్ వైర్ లేదని వచ్చినప్పుడు వేస్తామని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.పంట ఎండిపోతుందని, నీరు ఉన్న పంట వేయలేని స్థితిలో పదేపదే అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు. రైతులు నూతన వ్యవసాయ కనెక్షన్ల కొరకు దరఖాస్తు చేసి ఏడు నెలలు కావస్తున్నా ఇంతవరకు కనెక్షన్ ఇవ్వలేదు. వర్షాలు బాగా పడి పంటలు వేయాలంటే విద్యుత్తు కనెక్షన్ లేకపోవడం, విద్యుత్ వైర్లు మరమ్మత్తు చేయక పోవడం అసలు అధికారులు లైన్లవెంబడి వెళ్లకపోవడంతో రైతుల తమ గోడు ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితి పాకాల మండలంలో ప్రస్తుత పరిస్థితి ఏర్పడింది.లైన్ మ్యాన్ విద్యుత్ వినియోగదారులను చులకనగా చూస్తున్నారని,ప్రతి పనికి నగదు వసూలు చేయనిదే పని పూర్తి చేయలేకపోతున్న దుస్థితి పాకాల మండలంలో నెలకు ఉంది.విద్యుత్ శాఖలో సబ్ స్టేషన్ లో తాత్కాలిక ప్రాతిపదికన వాచ్మెన్ గా నియమించబడిన ఉద్యోగి లైన్మెన్ గా అవతారమెత్తి వినియోగదారుల నుండి డబ్బులు తీసుకుంటూ అన్ని తానై వ్యవహరిస్తున్న పరిస్థితి నెలకొంది. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యల పట్ల పరిష్కారం చూపి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకొన్నారు.

# గద్దర్ చిత్రపటానికి పాలాభిషేకం



### అంబేద్కర్ యువజన సంఘం

**ముస్తాబాద్, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో శనివారం రోజున గ్రామపంచాయతీ ఆవరణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా యుద్ధ నౌక గద్దర్ అన్న 77వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ యువజన మాల సంఘం ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. మొన్న బండి సంజయ్ గద్దర్ పై చేసిన వాఖ్యలను ఖండిస్తూ వెంటనే క్షమాపణలు చెప్పాలని మాల నాయకులు నిరసన తెలిపారు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బొబ్బిలి రాములు మాట్లాడుతూ గద్దర్ అన్న ప్రజా ఉద్యమాలకు తన మాట పాటల ద్వారా ఊపిరి నింపిన విప్లవకారుడు తెలంగాణ ఉద్యమం, దళిత బహుజన ఉద్యమం, సాంస్కృతిక ఉద్యమం,ఇలా అన్ని ఉద్యమాలతో తన అట పాటలతో ప్రజా జీవితాలను ప్రభావితం చేశారు. ప్రభుత్వాన్ని కదిలించారని అన్నారు. అలాగే యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డులో గద్దర్ అన్న పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాల్సిందిగా మేము డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గద్దర్ పేరిట అవార్డులు ప్రకటించడం గర్వకారణంగా మేము భావిస్తున్నాం. అలాగే భవిష్యత్తులో గద్దర్ ఆశయాలను, ఆయన అడుగుజాడలో పయనిస్తామని కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం (మాల) కుల పెద్ద కొప్పు ప్రభాకర్, కొప్పు రాజనర్సు, జంగ రాములు, మాల మహానాడు గ్రామ అధ్యక్షుడు జంగ బాబు, కొప్పు చంద్రయ్య, దోశల పరమేష్, నాగేష్, తలారి రాజు, అశోక్, చీకట్ల బాబు, పాటి రాజు, తలారి శ్రీనివాస్, కొప్పు దేవరాజు. మెరుగు నర్సింలు, బాబు, నరసయ్య, జంగ శ్రీనివాస్, చేన్న నరేష్, జంగ తిరుపతి, నరసవ్వ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ ఉపాధ్యాయులకు పెద్దగా ప్రయోజనం లేదు

### ఎస్టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ సాబేర్ అలీ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రాథోడ్




**నిజాంపేట్, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ 2025లో ఆదాయపు పన్ను మినహాయింపులు, స్లాబులు పెంచినప్పటికీ, సీనియర్ ఉపాధ్యాయులకు పెద్దగా ప్రయోజనం లేదని ఎస్టీయూటిఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సాబేర్ అలీ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రాథోడ్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బడ్జెట్ లో 12 నెలల గ్రాస్ సాలరీ నుండి రూ.75 వేల స్టాండర్డ్ డిడక్షన్ తీసివేస్తే వచ్చే ఆదాయం 12 లక్షల లోపు ఉంటే టాక్స్ నుండి మినహాయింపు పొందుతారు. కొత్త పన్ను విధానంలో టాక్స్ రిబేట్ ను రూ.25 వేలు నుండి రూ.60 వేలకు పెంచారు. పన్ను విధించదగిన ఆదాయం 12 లక్షల లోపల ఉన్న వారికి ఈ రిబేట్ వర్తిస్తుందని వివరించారు. రాబోయే ఐదేళ్లలో దేశ వ్యాప్తంగా డిజిటల్ లెర్నింగ్ వనరుల యాక్సెస్ కోసం 50 వేల పాఠశాలల్లో 'అటల్ టింకరింగ్ ల్యాబ్స్' నెలకొలపడానికి నిర్ణయం ప్రకటించడం హర్షనీయం. ఇవి విద్యార్థులలో ఆసక్తి, సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం పెంచుతాయి. అన్ని ప్రభుత్వ హైస్కూల్ లకు బ్రాడ్ బ్యాండ్ సేవలు, స్కూలు విద్యతోపాటు నైపుణ్య శిక్షణ సౌకర్యం కల్పిస్తామని ప్రకటించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి సేవలో మంత్రులు అనగాని, ఆనం పూజలు



**శ్రీ కాళహస్తి, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** దక్షిణ కైలాసంగా విరాజిల్లుతున్న శ్రీ కాళహస్తీశ్వర స్వామి దర్శనార్థం జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా కలక్టర్ వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పూజలు నిర్వహించారు. వీరికీ ఆలయ కార్యనిర్వహణాధికారి బాపిరెడ్డి,అధికారు పూర్ణకుంభ స్వాగతం పలికి దర్శనం చేయించారు. దర్శనం అనంతరం శ్రీ మృత్యంజయ లింగం వద్ద వేదపండితులచే ప్రత్యేక వేద ఆశీర్వాదము, స్వామివారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డి, తెదేపా నాయకులు రావిళ్ల మునిరాజా నాయుడు, రంగినేని చెంచయ్య నాయుడు, కన్నలి ప్రతాప్ రెడ్డి, నాగామల్లి దుర్గా ప్రసాద్,ఆలయ అధికారులు పాల్గొన్నారు. దర్శనం అనంతరం మంత్రులు ఆలయంలోని అన్నదాన కేంద్రాన్ని పరిశీలించారు. స్వామి అమ్మవార్ల దర్శనానికి ముందుగా శ్రీ కాళహస్తీశ్వర స్వామి ఆలయంలో పిఆర్వో,సిఆర్వో కార్యాలయాన్ని మంత్రులు, కలక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు.

# తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి గాయాలు

### హైదరాబాద్ ఆసుపత్రికి తరలింపు



**వలిగొండ, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామవాసి పులిపలుపుల(బోస్) వెంకటేష్ గౌడ్, తండ్రి-మల్లయ్య, కల్లుగీత కార్మికుడు వృత్తిరీత్య రోజువారిగా శనివారం సాయంత్రం నాలుగు గంటలకి తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి తీవ్ర గాయాలకు గురయ్యాడు, గొర్ల కాపరి గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా వలిగొండ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా తలకు తీవ్రమైన గాయాలు కావడం వలన హైదరాబాద్ కు తరలించారు.



గార్ల రమేష్ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత రమా గౌడ్ ఈ కార్యక్రమంలో గార్ల సంపత్ దిశ కిరణ్ డానియల్ కోటగిరి రాజు మామిడి శివ బాబా తదితరులు పాల్గొన్నారు.


*–ఇల్లందు, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):*

# నాటి ఉత్తమ సర్పంచ్.. నేడు సాయం కోసం ఎదురు చూపులు

## పోచారం గ్రామ పంచాయతీని సమగ్ర అభివృద్ధి చేసిన బాలగోని చిన్న నర్సింలు గౌడ్.



**ఘట్ కేసర్, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** నాడు గ్రామ పెద్ద నేడు దయనీయమైన పరిస్థితికి చేరుకున్న పోచారం గ్రామ మాజీ సర్పంచ్ బాలగోని చిన్న నర్సింలు గౌడ్. ఘట్కేసర్ మండల పరిధిలోని పోచారం గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు సుమారు 25 సంవత్సరాల క్రితం ఆనాటి పంచాయితీ వ్యవస్థ పాలనలో ఉన్నప్పుడు పోచారం, అన్నోజిగూడ గ్రామాలలో అభివృద్ధి శూన్యంగా ఉండేది, నీటి కొరత చాలా తీవ్రంగా ఉండేది. కనీసం గొంతు తడుపుకునేందుకు కూడా జనం నానా ఇబ్బందులు పడేవారు. 1988 మార్చిలో నూతన సర్పంచ్ గా ఎన్నికైన బాలగోని చిన్న నర్సింలు గౌడ్ ప్రధానంగ నీటి సమస్యపై దృష్టి పెట్టి, నీటి కొరతను తీర్చి గ్రామ ప్రజలచే భగీరథుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు అభివృద్ధి అక్కడి నుండి అభివృద్ధి మలుపు మళ్లింది. ఒకే ఒక్కడుగా పోరాటం చేస్తూ ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులను కల్పిస్తూ గ్రామ అభివృద్ధిలో వెనక్కి తగ్గకుండా అధికారులతో నిత్యం గ్రామ అభివృద్ధికై చర్చిస్తు. గ్రామంలో చిన్నారులు చదువుకోడానికి సరైన పాఠశాల కూడా లేని సమయంలో ఆయన ప్రభుత్వాం అధికారులతో మాట్లాడి ఐదవ తరగతి వరకు ఉన్న పాఠశాలను 10వ తరగతి వరకు అనుమతులు తెచ్చి నాటి దాతలైన రాష్ట్ర వైశ్య సంఘం అధ్యక్షుడు రాజమౌళి గుప్త మూడు లక్షల రూపాయలను పాఠశాల అభివృద్ధి కొరకు కంట్రి భూషణ్ కట్టితే నాటి కలెక్టర్ పరిశీలించి అనంతరం ప్రభుత్వం తరపున 15 లక్షల రూపాయలను మంజూరు చేశారు. దీంతో సర్పంచ్ నర్సింలు గౌడ్ నూతనంగా 8గదులను నిర్మాణం చేయించారు. అక్కడే ఆగకుండా మరో రెండు గదుల కోసం రాష్ట్ర ఫైనాన్స్ నుంచి ఐదు లక్షలను పోరాటం చేసి తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కింది. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా రావాల్సిన నిధులను కూడా, నాటి ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డితో పోరాడి 9 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించి ఉన్నత పాఠశాల నిర్మించుకున్నారు. ఉపాధ్యాయుల కొరతను ఉన్నతాధికారులతో మాట్లాడి పూర్తిస్థాయిగా ఉపాధ్యాయులను కూడా మంజూరు చేయించారు. గ్రామంలో విద్యుత్తు కొరత ఉందని గ్రహించిన ఆయన గ్రామంలో వీధి, వీధినా నూతన స్తంభాలు, నూతన ట్యూబ్లైట్లు ప్రధాన కూడలిలో మెర్క్యుర్ లైట్లు ఏర్పాటు చేయించి పోచారం, అన్నోజిగూడ గ్రామాలలో సంపూర్ణ విద్యుత్ కాంతులతో వెలుగులను నింపిన ఘనత ఆయనకే దక్కింది. అన్నోజిగూడ, గ్రామాంల్లో ప్రత్యేక చొరవ తీసుకొని నిరుపేదలైనటువంటి పేదలకు అన్నోజిగూడ గ్రామ శివార్లలో సర్వే నంబర్ 3/1 ప్రభుత్వ భూమిలో కమిషనర్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారితో పోరాడి వారిని ఒప్పించి మెప్పించి గ్రామ అభివృద్ధి కోసం స్థలాన్ని గ్రామంలో నివసిస్తున్న నిరుపేదలకు దాదాపు 100 కుటుంబాలకు గూడు నీడను కల్పించి, నాటి మంత్రి దేవేందర్ గౌడ్ చేతుల మీదుగా ఇంటి పట్టాలను ఇప్పించిన మహనీయుడు నర్సింలు గౌడ్. లక్ష్మీ నరసింహ కాలనీ ఏర్పాటుచేసి నీటి కొరత తీర్చడం కోసం రెండు కిలోమీటర్ల దూరం నుండి బోరు బావులను తవ్వించి ప్రజలకు ఇంటింటికి నల్ల కనెక్షన్ ఇప్పించిన మహానుభావుడు నరసింహులు. ఈ విధంగా ప్రజలకు 14 సంవత్సరాలు సేవలను అందిస్తూ నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తలపెట్టిన జన్మభూమి కార్యక్రమంలో నూటికి నూరు శాతం లక్ష రూపాయల వర్క్ ను శ్రమదానం కింద రోడ్డు నిర్మాణం చేసినందున ఉత్తమ గ్రామపంచాయతీగా ఎన్నికై అవార్డును నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందుకున్నారు. ఒక సారి ఉత్తమ సర్పంచి అవార్డులను పొందినవారు. అదేవిధంగా రైతుల కరెంటు కష్టాలను చూడలేక విద్యుత్ అధికారి సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ ను కలిసి ఇక్కడి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లి వారితో మాట్లాడి ఈ గ్రామానికి పిలిపించి చూపించారు. దీంతో ఆయన వెంటనే స్పందించి ఆరు లక్షల రూపాయలను మంజూరు చేస్తూ యంనంపేట్ నుండి పోచారం రైతులకు 20 స్తంభాలను ఒక 100 కేవి ట్రాన్స్ఫరమును ఏర్పాటు చేయించి రైతులకు అవసరమైన కరెంటును అందించారు. అదేవిధంగా అన్నోజిగూడ గ్రామ రైతులకు నీటి కొరత ఉన్నందున గ్రామీణాభివృద్ధి పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీలకు ఐదు బావులు మంజూరు చేయించారు. ఒక్కొక్క బావికి 40 వేల రూపాయలు పూర్తి సబ్సిడీ ద్వారా వారికి మేలు చేశారు. అదే మాదిరిగా ఎస్సీ ఎస్టీ క్లస్టర్ గ్రామంగా ఎంపికై ఆంధ్ర బ్యాంక్ కెనరా బ్యాంకుల ద్వారా చిన్నచిన్న వ్యాపారం చేసుకోవడానికి బండి ఎడ్లు, అరక ఎడ్లను రైతులకు రైతు కూలీలకు అందేలా చేసి మిగతా నిధులతో లక్ష్మీ నరసింహ కాలనీలో 40 స్తంభాలు వేయించి ఆ కాలనీలో ఇంటింటా వెలుగులు నింపిన ఘనత కూడా అతనికి దక్కింది. అన్నా నగర్, లక్ష్మీ నరసింహ కాలనీ, ఇందిరానగర్, అన్నోజిగూడ, పోచారంలో ఎస్సీ, ఎస్టి నిధుల నుండి నాలుగు కమిటీ హాల్ లను నిర్మాణం చేయించారు. పోచారంలో పశువుల ఆసుపత్రి ఏర్పాటు చేయించారు. అదేవిధంగా అన్నోజిగూడ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయించడం జరిగింది. ఇట్టి నిర్మాణాలను నాటి మంత్రి ఉమా వెంకటరామిరెడ్డి చేతుల మీద ప్రారంభోత్సవం చేయించారు. ఇంత చేసిన చివరికి ఆ సర్పంచి పరిస్థితి నేడు దయనీయంగా మారింది. ఎందుకంటే నాడు ప్రజల సేవే మాధవ సేవ అంటూ, నిరంతరం ప్రజాసేవకై ఆయన జీవితాన్ని త్యాగం చేశారు. ఎంతోమందికి గూడు నీడను నిలబెట్టిన ఆయనకు నేడు సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లో నివసిస్తూ దయనీయ స్థితిలో జీవనం కొనసాగిస్తున్నారు. భార్యా పిల్లలు ఎవ్వరూ లేరు ఒంటరి జీవితం ఆయనకు గుర్తొస్తే లక్ష్మీనరసింహ కాలనీ అన్నా నగర్ కాలనీ వాసులతో గడుపుతారు. వారే ఆయన పిల్లలు అని భావిస్తారు. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. ఎవరి పరిస్థితి ఎలా మారుతుందో ఏమవుతుందో తెలియదు. ఇలాంటి సీనియర్ ఉత్తమ సర్పంచులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఎమ్మెల్యేలకు పింఛన్ ఇస్తున్నారు. సర్పంచిలకు కూడా ఇలాంటి పింఛన్లు ఇస్తే కొంత మేరకు వారి జీవితానికి తోడ్పాటు అవుతుందని ఆయన అభిమానులు ఆశాభావం వ్యక్తపరిచారు.



# మృతుడి కుటుంబానికి పదివేల సాయం



**వలిగొండ, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అర్రూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సుంకిశాల పరమేష్ అకాల మరణించడం జరిగినది. వారి కుటుంబాన్ని తుమ్మల నరసయ్య సేవాసమితి పరామర్శించి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసినారు. ఈ కార్యక్రమంలో కీ.శే.తుమ్మల నరసయ్య సేవా సమితి సభ్యులు నర్సాయిగూడెం మాజీ సర్పంచ్ తుమ్మల మధుసూదన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సేవా సమితి గౌరవాధ్యక్షులు బండారు నరసింహారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మల శ్రీనివాస్ వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి తుమ్మల సంతోష్ కుమార్ సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి మత్స్యగిరిగుట్ట ధర్మకర్త బండి రవి కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు బండారు మైపాల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య మాజీ సర్పంచ్ పోలేపాక చెన్నయ్య సేవా సమితి కార్యదర్శి పిట్టల సుధాకర్ ఆవుల అంజయ్య మర్రి నాగరాజు యూత్ కాంగ్రెస్ నాయకులు వెలిమినేటి సంతోష్, కొయ్యగూర మధు, బత్తిని వెంకటేశం, మీసాల మచ్చి,కొడితల లక్ష్మయ్య, నల్ల రామచంద్రం, జినుకల మల్లేశం, మహేష్, తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.

# మాజీ కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డికి ఘన సన్మానం



**మేడిపల్లి, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ గా దొంతిరి హరిశంకర్ రెడ్డి ఐదు సంవత్సరాల పదవి కాలాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా సాయి హిల్స్ కాలనీ అశోషియేషన్ అధ్యక్షులు మధు, కార్యదర్శి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి దొంతిరి హరిశంకర్ రెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం, డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం ప్రజలందరికి అందుబాటు లో వుంటూ డివిజన్ అభివృద్ధికి కృషి చేసి 25వ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవలు చేయాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల హాస్పిటల్ ఎం.డి.విక్టర్ ఇమ్మానియేల్, డివిజన్లోని సాయి హిల్స్,శ్రీ సాయి నగర్, విహారిక, క్రాంతి కాలనీ ల అధ్యక్షాకార్యదర్శులు, కాలనీ ల వాసులు, పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్పొరేటర్ల అరెస్టు దుర్మార్గమైన చర్య

### గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్



**అంబర్ పేట్, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల నోరునొక్కే ప్రయత్నం చేస్తుందని, సమస్యలపై ప్రశ్నించే వారిని అక్రమంగా అరెస్టు చేస్తోందని గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు శనివారం గోల్నాక శంకర్ నగర్ లోని క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ క్రమంలోనే ఏడాదికి ఒకసారి ఏర్పాటు చేసే జీహెచ్ఎంసీ బడ్జెట్(కౌన్సిల్) సమావేశాల్లో ప్రతిపక్ష కార్పొరేటర్లు మాట్లాడకుండా చేయడంతో పాటు వారిని అక్రమంగా అరెస్టు చేసిందన్నారు. కౌన్సిల్ సమావేశంలో ప్రతిపక్ష పార్టీ కార్పొరేటర్లకు ప్రజా సమస్యలపై చర్చించేందుకు సమయం ఇవ్వక పోవడతో పాటు పోలీసులతో అరెస్టు చేయించి స్టేషన్ కు బలవంతంగా లాక్కుపోవడం ఏమిటని ప్రశ్నించారు. వీధి దీపాల నిర్వహణ, కొత్త వీధి దీపాల ఏర్పాటు, రోడ్ల నిర్మాణం, అధ్వాన్నంగా మారిన పారిశుధ్య నిర్వహణ వంటి అనేక సమస్యలతో హైదరాబాద్ నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యలను ప్రతిపక్ష కార్పొరేటర్లు కౌన్సిల్లో లేవనెత్తే అవకాశం ఇవ్వకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. గతంలో ఎప్పుడు ఈ విధంగా జరగలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడం చేతకాక ప్రశ్నించే వారిని నోరునొక్కే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఇందులో భాగంగానే బిఆర్ఎస్ కార్పొరేటర్లను అక్రమంగా అరెస్టు చేసిందని దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు.

# భారత యువజన సంఘంలో ఎలాంటి అవినీతి జరగలేదు




● **అపోహలు ఉంటే ఉప్పల్ గ్రామ పెద్దల సమక్షంలో ప్రతి పైసాకు లెక్కలు చూపిస్తాం**

**ఉప్పల్, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** ఉప్పల్ భారత యువజన సంఘంలో ఎలాంటి అవినీతి జరగలేదని, కొందరు అపోహలు సృష్టిస్తున్నారని, అపోహలు ఉంటే ఉప్పల్ గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించే జనరల్ బాడీ సమావేశంలో ప్రతి పైసాకు లెక్కలు చూపిస్తామని గ్రామ పెద్దలు మేకల శివారెడ్డి, దుబ్బ నరసింహారెడ్డి, భారత యువజన సంఘం ఇన్చార్జీ అధ్యక్షులు బజార్ అర్జున్ గౌడ్ తెలిపారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉప్పల్ భారత యూత్ క్లబ్ ఏ ఒక్కరికో సంబంధించింది కాదని, ఉప్పల్ గ్రామ ప్రజలందరిదని తెలిపారు. భారత్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. భారత యూత్ క్లబ్లో డబ్బులు లేనప్పుడు ఎవరు క్లబ్బును పట్టించుకోలేదని, రోడ్డు వైండింగ్లో క్లబ్బుకు డబ్బులు రాగానే, క్లబ్బులో అవినీతి జరుగుతుందని అపోహల సృష్టిస్తున్నారని అన్నారు. త్వరలో జరిగే గ్రామ పెద్దల జనరల్ బాడీ సమావేశంలో ప్రతి పైసాకు లెక్క చూపిస్తామని, అవినీతి జరిగిందని నిరూపిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత యువజన సంఘం ప్రధాన కార్యదర్శి లింగాల ఐలేష్, కోశాధికారి శ్రావణ్ ముదిరాజ్, సంఘం పెద్దలు బజార్ మురళీకృష్ణ గౌడ్, బింగి భరత్, రంగ భాస్కర్, సంతోష్, సాగర్, మనోజ్, శివ, రాకేష్, భాను, నవీన్, మనీష్, హరికృష్ణ, నవీన్, సాయి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో డిష్ టీవీ.. వాచో స్టోరీ టెల్లర్స్ కాంక్లేవ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** కోల్ కతాలో ప్రారంభ ఎడిషన్ విజయాన్ని ఆధారంగా చేసుకొని, డిష్ టీవీ, ఓటీటీ ప్లాట్ఫారమ్ వాచో తన మార్గదర్శక చొరవ అయిన 'వాచో స్టోరీటెల్లర్స్ కాంక్లేవ్'ను హైదరాబాద్ కు తీసుకు వచ్చినట్లుడిష్ టీవీ ఇండియా లిమిటెడ్ సీఈఓ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోజ్ దోభాల్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రెండవ ఎడిషన్ వాచో తన మిషన్ను కొనసాగిస్తూ చిత్ర నిర్మాతలు, కంటెంట్ సృష్టికర్తలను శక్తివంతం చేయడం ద్వారా కంటెంట్ సృష్టిని విప్లవాత్మకంగా మార్చేందుకు, విస్తృత ప్రేక్షకులకు కనెక్ట్ అవ్వడానికి, సహకరించడానికి, వారి కథనాలను ప్రదర్శించడానికి విశేష అవకాశాలను అందిస్తోందని అన్నారు. వాచో స్టోరీటెల్లర్స్ కాంక్లేవ్ ఫిల్మ్ మేకర్లు, కంటెంట్ క్రియేటర్ల కోసం సమాన అవకాశాలను అందించేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. ఇది ప్రేక్షకులతో కనెక్ట్ కావడానికి, వారి ప్రత్యేకమైన కథలను పంచుకోవడానికి అభివృద్ధి చెందుతున్న అలాగే ముందు నుండి స్థిరపడిన ప్రతిభకు తాజా అవకాశాలను అందిస్తుందన్నారు. హైదరాబాద్ ఎడిషన్ లో అనిల్ రావిపూడి, సందీప్ కిషన్, సునీత తాటి, బరద్వాజ్ రంగన్, సాయి రాజేష్, నంద కిషోర్ ఈమాని వంటి ప్రముఖ చిత్ర నిర్మాతలు సృష్టికర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం దేశ వ్యాప్తంగా కంటెంట్ సృష్టికర్తలను శక్తివంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.




# లలితేశ్వరి హత్య కేసులో నిందితుల అరెస్టు

## 24 గంటల్లో అరెస్ట్ చేసిన సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ



**బిక్కవోలు, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలంలో గత నెల లలితేశ్వరి అనే మహిళ గోనే సంచుల గోదాంలో మృతి చెంది ఉండటంపై కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. దీనిపై సీఐ సుమంత్, ఎస్సై రవిచంద్ర విచారణ చేపట్టడం జరిగింది. దానిపై శనివారం సీఐ సుమంత్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుపూడి లలితేస్వరి (33) మృతిపై తల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు బిక్కవోలు ఎస్సై వి.రవిచంద్ర కుమార్ అనుమానస్పద మృతి గా కేసు కట్టడం జరిగింది. అనంతరం తూర్పుగోదావరిజిల్లా, ఎ.స్పీ కిషోర్ నరసింహ పర్యవేక్షణలో డి, ఎస్పి పి.విద్య అనపర్తి సిఐ సుమంత్ వారి సిబ్బంది బృందాలుగా ఏర్పడి, తూర్పుగోదావరి జిల్లా ఐటీ కోర్ టీం సహాయంతో ముద్దాయి గుంతికోలు దుర్గ ప్రసాద్ సమాచారం తెలుసుకోవడం జరిగినదని ఆయన తెలిపారు. దుర్గాప్రసాద్, మృతురాలిది ఒకే ఊరు కావడంతో సదరు పరిచయం ఇద్దరి మధ్య అక్రమ సంబందంగా ఏర్పడి నట్లు, గత కొంత కాలంగా, మృతురాలు ముద్దాయిని దూరం పెట్టినట్లు తెలిసింది. అది మనసులో పెట్టుకుని గత నెల 29 వ తేది తెల్లవారు జామున ముద్దాయి, మృతురాలిని ఆమె పని చేస్తున్న బరకాల కొట్టు వద్దకు పిలవగా, మృతురాలు వెళ్ళినట్లు అక్కడ ఇద్దరి మధ్య వాగ్వాదం జరుగగా, ముద్దాయి ఆమెను చంపెయాలనే ఉద్దేశ్యంతో అక్కడే ఉన్న కేబుల్ వైర్ తో మృతిరాలి మెడకు చుట్టి, గట్టిగా నొక్కి చంపేసి, అక్కడ నుండి పారిపోగా లభించిన ఆధారాలు ప్రకారం 30వ తేది పందలపాక గ్రామం, పందలపాక సెంటర్ వద్ద ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. మృతిరాలి మరణం వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారనే కోణంలో దర్యాప్తు జరుగుతున్నదని ఆయన అన్నారు. 24 గంటల్లో ఈ కేసును అన్ని కోణాలలో దర్యాప్తు చేసి సాంకేతిక పరిజ్ఞానము ద్వార త్వరితగతిన చేదించిన అనపర్తి సీఐ, వి ఎల్ వి కే.సుమంత్, బిక్కవోలు పోలీస్ స్టేషన్ సబ్-ఇనస్పెక్టర్ వాసంశెట్టి రవి చంద్ర కుమార్, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# పరువు హత్య దోషులను కఠినంగా శిక్షించాలి

### ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, నాగరాజు



**భువనగిరి, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** ఇటీవలన సూర్యాపేటలో పరువు హత్య జరిగిన మాల కులమున చెందిన బంటి కుటుంబాన్ని శనివారం చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు సూర్యాపేటలోని బాధిత కుటుంబాన్ని కలసి దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. అలాగే ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరవృతం కాకుండా చూడాలని పోలీస్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు హసేన్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టి కూలీలకు బట్టలు, పండ్ల పంపిణీ



**కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** కరీంనగర్ రూరల్ మండలం లోని బొమ్మకల్ గ్రామం లో సెంట్రల్ లైటింగ్ ఇటుక బట్టీల వద్ద 90 మంది వలస కూలీలకు లయన్స్ క్లబ్ కాళేశ్వరి మెతుకు మంజుల ఆధ్వర్యంలో పండ్లు, బట్టలు వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా మెతుకు మంజుల మాట్లాడుతూ ఉన్న దానిలో లేని వారికి సహాయపడటం తృప్తి గా ఉంటుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మునిపల్లి ఫణిత, రాధ, భారతి, రజిని, లక్ష్మి, చింతల లావణ్య, చింతల కిషన్ పటేల్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం




**వలిగొండ, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణంలోని గాయత్రి హై స్కూల్ ఈరోజు ఘనంగా స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు టీచర్లు, బాధ్యత గల పదవులు చేపట్టి వారి అనుభవాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ, పడమటి మురళీధర్ రెడ్డి, కొంతం బిక్షపతి, పాలకూర్ల వెంకటేశం, భీమిడి కవిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చట్టసభల్లోకి చేనేతలను పంపించాలి

- పద్మశాలీల సమస్యలు పరిష్కరించేందుకు కృషి
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- విజయవంతమైన పద్మశాలి కుటుంబాల

ఆత్మీయ సమ్మేళనం

**ఉప్పల్, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** ఉప్పల్, చిల్కానగర్, బీరప్ప గడ్డ ప్రాంతాల పద్మశాలి కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం ఉప్పల్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. సమ్మేళనంలో చేనేత మగ్గాన్ని ప్రదర్శించడంతో అందరూ ఆసక్తిగా చూశారు. ఉప్పల్ ప్రాంతంలో మొట్ట మొదటిసారిగా 2,500 మంది పద్మశాలి కుటుంబ సభ్యులతో నిర్వహించబడినటువంటి ఈ సమ్మేళనం కనీ విని ఎరుగని రీతిలో ఉప్పెనలా, జనసంద్రంలా పద్మశాలి సమాజం హాజరయ్యారు. ఈ మహా సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మొట్ట మొదటిసారిగా ఉప్పల్ ప్రాంతంలో రెండు వేలమందితో పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం గొప్ప విషయమని అందుకు నిర్వాహకులను అభినందించారు. రాబోయే ఎన్నికల్లో నిర్ణయాత్మక శక్తిగా పద్మశాలి సమాజ ఉంటుందని అభివర్ణించారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో పద్మశాలి కుటుంబాలకు ప్రత్యేకంగా వైకుంఠధామం కోసం స్థలం కేటాయింపు చేయవలసిందిగా చేసిన అభ్యర్థన మేరకు తాను ముందుండి కృషి చేస్తానని స్థల సేకరణకు తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ అందచేశారు. ఈ కార్యక్రమానికి హాజర్కైన ఉప్పల్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రబాకర్ మాట్లాడుతూ పద్మశాలీలందరూ అన్ని రంగాలలో ముందుండాలని తెలుపారు, రామంతాపూర్ వంటి ప్రాంతాలలో పద్మశాలీలందరూ ముందుండి ప్రత్యేక స్మశాన వాటిక, సామాజిక భవనాలను నిర్మించుకున్నారు. ఉప్పల్ ప్రాంతంలో కూడా పద్మశాలి సమాజం ముందుండి ప్రత్యేక వైకుంఠ ధామం, సామాజిక భవనాలను నిర్మించుకోవాలని తెలిపారు. అందుకు స్థల సేకరణ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన జాతీయ అవార్డు గ్రహీత, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ తాను నిరుపేద నేత కార్మికుల కుటుంబం నుంచి వచ్చినట్లు తెలియజేశారు. ద్రౌపదికి వస్త్రాలు అందించింది శ్రీకృష్ణుడు భగవానుడైతే, సమాజం మొత్తానికి వస్త్రాన్ని అందించిన నేతన్నలు కూడా భగవంతుని స్వరూపులని తెలియజేశారు. చట్టసభల్లో కూడా చేనేత సమాజం ప్రజా ప్రతినిధులుగా రాణించాలని తెలియజేశారు. పోరాటాల్లో కూడా పద్మశాలి సమాజం ముందుండాలని తెలియజేశారు. ఉప్పల్ ప్రాంతంలో ఇంత మంది పద్మశాలి కుల బంధువులను చూడడం మొట్ట మొదటిసారి అని ఈ సందర్భంగా నిర్వాహకులను మనస్ఫూర్తిగా అభినందించారు. రాబోయే ఎన్నికల్లో మన ఐక్యతను ప్రదర్శించి ఎన్నికల్లో మన అభ్యర్థులను గెలిపించుకోవాలని తద్వారా మాత్రమే రాజ్యాధికారం సిద్ధిస్తుందని తెలియజేశారు. గతనెల రోజులుగా ఈ కార్యక్రమ విజయవంతం కోసం కృషిచేసిన సమన్వయకర్తలు సామల నాగరాజు, పెండెం నాగార్జున, సామల కృష్ణ, సకినాల ప్రసాద్, ఎన్నం రాజేందర్, బెజగం శ్రీనివాస్ ,దేవసాని బాలచందర్, రాచకొండ శివ కుమార్ తదితరులను అభినందించారు. ఈ సందర్భంగా హాజరైన అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి మాట్లాడుతూ పద్మశాలి సమాజం ఐక్యంగా ముందుకెళ్లాలని రాబోయే ఎన్నికల్లో మన పద్మశాలి కార్యకర్తలను గెలిపించుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా హాజరైన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పద్మశాలి కులస్తులను కనీసం 500 మందికి తగ్గకుండా ఎన్నికల్లో నిలబెట్టి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు, ఈ ఐక్యత రేపు మన అభివృద్ధికి నాంది అని తెలియజేశారు. ఈ సమావేశానికి చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల, నాచారం కార్పొరేటర్ తదితరులు హాజరైనారు. చిలుకానగర్, బీరప్ప గడ్డ పద్మశాలీ సంఘాల అధ్యక్షులు సకినాల ప్రసాద్, సామల కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాన్ని సామల నాగరాజు, పెండెం నాగార్జున, రాచకొండ శివ కుమార్, పాము రాజేష్ లు సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. రాబోయే కాలంలో ఇదే ఐక్యతను ప్రదర్శించి అనుకున్నటువంటి లక్ష్యాలు చేరుకోవాలని కోరారు. మొదట సమావేశ ప్రారంభంలో ఈ సమావేశ రూపకల్పనకు, పద్మశాలి ఐక్యత ప్రదర్శించుటకు, ఉప్పల్ ప్రాంతంలో పద్మశాలీల ప్రత్యేక వైకుంఠధామం, సామాజిక భవనాల నిర్మాణం వంటి తక్షణ అవసరాలు సాధించుట వంటి అంశాలపై సమన్వయకర్తలు సామల నాగరాజు, పెండెం నాగార్జున మాట్లాడారు.







నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తున్న ప్రజల క్లినిక్ ఎండి డాక్టర్ విక్టర్ ఇమ్మానియేల్ ను 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఘనంగా సన్మానించి, పేదలకు చేస్తున్న సేవలో తమ వంతు సహకారం ఉంటుందని భరోసా కల్పించారు.
*–మేడిపల్లి, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):*

# కుష్టు వ్యాధిపై అవగాహన అవసరం

### మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ గోపాల్



**తాండూరు, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** కుష్టు వ్యాధి లక్షణాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ గోపాల్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత జనవరి నెల 30వ తేదీ నుంచి, ఫిబ్రవరి 13వ తేదీ వరకు కుష్టు వ్యాధి పై అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత ప పాఠశాలలో, కస్తూర్బా గాంధీజీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు, విద్యార్థినిలకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియ లేప్రే అను బ్యాటరీ వలన వ్యాప్తి చెందుతుందని స్పష్టం చేశారు. వ్యాధి లక్షణాలు వివరించారు. శరీరంపై స్పర్శ లేని మచ్చలు, శరీరంపై స్పర్శ కోల్పోయిన రాగి రంగులో ఉన్న ప్రతి పెద్ద మచ్చ కుష్టు వ్యాధికి లక్షణం అని వివరించారు. నరాల ద్వారా చేతులకు కాళ్లకు సంక్రమిస్తుందని వెల్లడించారు. తదితర లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లను సంప్రదించాలని కోరారు. ప్రాథమిక దశలో డాక్టర్లను సంప్రదిస్తే, ప్రాథమిక వైద్యంతోనే వ్యాధి పూర్తిగా నయం అవుతుందని భరోసా కల్పించారు. సమాజంలో ఎవరికైనా కుష్టు వ్యాధి లక్షణాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకోవాలని సూచనలు ఇవ్వడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆరోగ్య కార్యకర్త శారద, ఆశా కార్యకర్తలు విద్యార్థులు ఉన్నారు.

# పోగొట్టుకున్న నగలను రికవరీ చేసిన పోలీసులు




**తూప్రాన్, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** హైదరాబాద్ బాలాజీ నగర్ చెందిన గర్గుల శిరీష తూప్రాన్ మున్సిపల్ పరిధి బ్రాహ్మణపల్లి లోని ఫంక్షన్ కి హాజరు అవ్వడానికి వచ్చి దాదాపు ఏడు తులాల బంగారం, వెండి పట్ట గొలుసులు నర్సాపూర్ చౌరస్తా వద్ద పోగొట్టుకొనగా బాధితురాలు తూప్రాన్ పిఎస్ ను సంప్రదించగా తూప్రాన్ పిఎస్ క్రైమ్ కానిస్టేబుల్ కృష్ణ, సురేష్, రాజు, దుర్గేష్ లు కెమెరాల సహాయంతో పోగొట్టుకున్న బంగారు నగలను గుర్తించి వాటిని తిరిగి శిరీష కు తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి ద్వారా అందించడం జరిగింది. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన తూప్రాన్ పిఎస్ క్రైమ్ కానిస్టేబులను తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, సిఐ రంగకృష్ణ, ఎస్సై శివానందం అభినందించారు.

# అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**అగనంపూడి, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** ఆగనంపూడి అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. అంగన్వాడీలో మౌలిక సదుపాయాలు ఉన్నాయా అని అధికారులు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీలోని చిన్నారులతో ఆయన కాసేపు ముచ్చటించారు. చిన్నారులకు పెడుతున్న ఆహారాన్ని పరిశీలించారు. అనంతరం పిల్లల సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు.ఆయన వెంట పలువురు అధికారులు ఉన్నారు.

# ఖమ్మంలో నకిలీ కరెన్సీ తయారీ

### హైదరాబాద్‌లో చలామణికి యత్నం

### నిందితుడిని అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు




**హైదరాబాద్ం, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** రూ.14 వేల ఒరిజినల్ కరెన్సీ ఇస్తే లక్ష ఫేక్ కరెన్సీ ఇస్తానంటూ హైదరాబాద్ లో మకాం వేసిన పాత నేరస్థుడిని శనివారం హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.ఆంధ్రప్రదేశ్ గుంటూరుకు చెందిన పి.మురళీ క్రిష్ణ చాలా వ్యాపారాలు చేశాడు. ఏ వ్యాపారంలో సక్సెస్ కాలేదు. ఆర్థిక నష్టాలు అధిక మవడంతో ఫేక్ కరెన్సీ తయారీకి శ్రీకారం చుట్టాడు. దీని కోసం గుంటూరు నుంచి ఖమ్మం ప్రాంతానికి మకాం మార్చిన మురళీ కృష్ణ ఫోటో షాప్ తో పాటు ఇతర కంప్యూటర్ పరిజ్ఞానం ఉండడంతో లెడ్జర్ పేపర్ తో రూ.500 కరెన్సీ నోట్లను తయారు చేస్తున్నాడు. ఒరిజినల్ నోటు ను తలపించేలా గాంధీ ఫోటోతో పాటు వివిధ వాటర్ మార్క్ లోగోలను సైతం తయారు చేస్తున్నాడు. నోటుపై ఉండే గ్రీన్ కలర్ థ్రెడ్ ను పేపర్ ను వేడి చేసి అతికిస్తున్నాడు. ఇలా తయారు చేసిన నకిలీ కరెన్సీని తయారు చేసి రూ.14 వేల అసలు నోటుకు లక్ష నకిలీ ఇస్తామని ప్రచారం చేసుకునేందుకు శనివారం హైదరాబాద్ బజార్ ఘాట్ గణేష్ టిఫిన్ సెంటర్ వద్ద కు మురళీ క్రిష్ణ వచ్చాడు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు మురళీ క్రిష్ణ ను అదుపులోకి తీసుకుని విచారించగా నకిలీ కరెన్సీని అతనే తయారు చేసినట్లు తెలిపాడు. గతంలో కూడా ఇలా నకిలీ కరెన్సీ తయారు చేసిన సంఘటనల్లో 3 కేసులు నమోదైనట్లు వివరించాడు. మురళీ క్రిష్ణ నుంచి 11.10 లక్షల నకిలీ కరెన్సీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**వలిగొండ, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణంలోని గాయత్రి హై స్కూల్ ఈరోజు ఘనంగా స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు టీచర్లు మరియు బాధ్యత గల పదవులు చేపట్టి వారి అనుభవాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ, పడమటి మురళీధర్ రెడ్డి, కొంతం బిక్షపతి, పాలకూర్ల వెంకటేశం, భీమిడి కవిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జెసిబి అసోసియేషన్ అధ్యక్షునిగా మైసయ్య గౌడ్



**వలిగొండ, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం జెసిబి అసోసియేషన్ అధ్యక్షునిగా వలిగొండ మండలం లింగరాజు పల్లి గ్రామానికి చెందిన బొడిగె మైసయ్య గౌడ్ మాజీ సర్పంచ్ మూడవసారి కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో రెండు పర్యాయాలుగా మైసయ్య గౌడ్ అధ్యక్షుడిగా కొనసాగారు. ఆయన మీద ఉన్న నమ్మకంతో మూడవసారి కూడా కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మైసయ్య గౌడ్ మాట్లాడుతూ తన పట్ల ఎంతో నమ్మకం ఉంచి మూడవ సారి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సభ్యులకు కృతజ్ఞతలను తెలియజేశారు. అదేవిధంగా మరోసారి కూడా తనకు అవకాశం ఇవ్వడంతో మరింత బాధ్యత పెరిగిందని ఇక ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించేందుకు ముందుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జెసిబి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా గంధ మల్ల నరేష్ ఉపాధ్యక్షుడిగా రేగు కొమురయ్య కోశాధికారిగా కొల్లూరి నరేష్ ఎన్నిక కాగా కమిటీ సభ్యులుగా ఓర్సు అంజయ్య కల్మూరి మహేష్ రేగు బాలరాజ్ బుంగ లక్ష్మణ్ జోగు వెంకటేశం వేముల నరేష్ లింగస్వామి ఐలయ్య పాల్గొన్నారు.

# బడ్జెట్ పై విపక్షాలు అనవసర విమర్శలు

### వరంగల్ బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్

**వరంగల్, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్ రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకం తెలంగాణ ప్రజలకు వరం ఈ బడ్జెట్ తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా,గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేనివిధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది తెలంగాణలో 50 లక్షల మందికిపైగా రైతులకు రూ.5 లక్షదాకా రుణం పొందే అవకాశం, కిసాన్ క్రెడిట్ కార్డుల కోసం రైతులంతా దరఖాస్తు చేసుకోవాలి అమెరికా, చైనా తరువాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే దిశగా బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం గొప్ప కార్యం పత్తి, పప్పు దినుసులు పండించే రైతులకు లాభదాయకమైన బడ్జెట్ కేంద్ర బడ్జెట్ అద్భుతంగా ఉంది. పేద, మధ్యతరగతి, రైతులు, చిరు వ్యాపారుల, యువ పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన బడ్జెట్ ఇది. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరం. ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం విప్లవాత్మక చర్య. గత 75 ఏళ్లలో మధ్య తరగతి ప్రజల కోసం ఇంత అనుకూలమైన బడ్జెట్ ఎన్నడూ రాలేదు. అట్లాగే ఇది సంస్కరణల బడ్జెట్. 2027నాటికి అమెరికా, చైనా తరువాత భారత్ ను మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించే ఆ దిశగానే ఈ బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం. ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో ఇంత గొప్ప బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనమిది. తెలంగాణసహా దేశంలో లక్ష రూపాయల లోపు జీతభత్యాలు పొందే ఉద్యోగులంతా ఇకపై పన్ను కట్టాల్సిన అవసరం లేకపోవడం గొప్ప విషయం. తద్వారా ఒక్కో ఉద్యోగికి సగటున రూ.80 వేలు ఆదా అయ్యే అవకాశముంది. పేద, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్ ఉత్పత్తుల ధరలను భారీగా తగ్గబోతున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలపై ధరలు కూడా తగ్గబోతున్నాయి. తద్వారా కాలుష్యం తగ్గే అవకాశముంది. కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు వాడుతున్న ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించడంవల్ల ఆయా రోగాలకు చికిత్స వ్యయం చాలా వరకు తగ్గే అవకాశముంది. ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంతోపాటు వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలను బ్యాలెన్స్ చేసే బడ్జెట్ ఇది. ఈ బడ్జెట్ రైతులకు వరం. 7.7 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పేరిట రుణాలివ్వడమే లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయం. తెలంగాణలోని దాదాపు 50 లక్షల మంది రైతులకు రూ.5 లక్షల వరకు బ్యాంకుల ద్వారా క్రెడిట్(రుణం) లభించే అవకాశముంది. ప్రైవేట్ వ్యాపారస్తుల, దళారుల వద్ద చేయిచాపే దుస్థితి లేకుండా చేసేందుకు కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారు. తక్షణమే తెలంగాణలోని రైతన్నలంతా ఈ కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరు కోసం దరఖాస్తు చేసుకుని లబ్ది పొందాలని కోరుతున్నా. వివిధ రకాల పంట ఉత్పత్తులను పెంచి రైతులను అధిక ఆదాయం తెచ్చేలా చేసేందుకు నూతనగా 'ధన ధాన్య క్రుషి యోజన పథకం'ను ప్రవేశపెట్టడం హర్షణీయం. పప్పు దినసుల కోసం ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతోపాటు జాతీయ పత్తి కమిషన్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో తెలంగాణలో పత్తి, పప్పు దినుసులు పండిస్తున్న రైతులకు అధిక ప్రయోజనాలు కలిగే అవకాశం రావడంతో పాటు గిట్టుబాటు ధర పెరిగే అవకాశముంది. ఉపాధి అవకాశాలను పెంచి యువతను వ్యాపార, పారిశ్రామికవేత్తలను చేసేందుకు బడ్జెట్ లో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలు, వ్యాపారులకు రుణ పరిమితిని పెంచడం ఆహ్వానించదగ్గర పరిణామం. ఎంస్ఎంఈ రుణాలను రూ.5 కోట్ల నుండి రూ.10 కోట్లకు పెంచడంతో పాటు స్టార్టప్ లకు రూ.20 కోట్ల వరకు రుణాలిస్తామని బడ్జెట్లో పేర్కొనడం ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం కలగబోతోంది. విద్యుత్ రంగంలో పెను మార్పులు తీసుకొచ్చి ప్రజలకు చౌక ధరకే కరెంట్ ను అందుబాటులోకి తెచ్చే విధంగా బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం. గ్రామాల్లో వలసలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలను బడ్జెట్ లో ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్ పట్టణాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సంతోషంగా ఉంది. పట్టణాభివృద్ధికి నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న క్రుషిలో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని కోరుతున్నా. మొత్తంగా నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ (2025-26) దేశ గతిని మార్చబోతుంది. దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అన్నట్లుగా ఈ దేశంలోని 90 శాతం పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాలను, అభివృద్ధిని కాంక్షిస్తూ రూపొందించిన బడ్జెట్ చరిత్రలో నిలిపోతుందనడంలో ఎలాంటి సందేహమూ లేదు.



# ఏడాది పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు

**మద్దతు ధర కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి : నిరంజన్‌రెడ్డి**

**జోగులాంబ గద్వాల,ఫిబ్రవరి1(నిఘా న్యూస్):** కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని, కనీసం పంటలక మద్దతు ధర కూడా లభించడం లేదని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. రైతులు తెచ్చిన పల్లీలను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌ని ఆయన శనివారం సందర్శించారు. మార్కెట్లో రైతులకు దక్కుతున్న మద్దతు ధర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ. రైతులకు మద్దతు ధర కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయిలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్ల మీదకు వచ్చి ఆందోళనలు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం ప్రజలు కూడా సంతోషంగా లేరన్నారు. రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని, బీఆర్ఎస్ తరఫున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిం చారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు హనుమంతు నాయుడు, కురువ పల్లయ్య, తదితరులు ఉన్నారు.

# న్యాయం కోసం ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి ధర్నా

**పెద్దపల్లి,ఫిబ్రవరి1(నిఘా న్యూస్):** ప్రియుడి ఇంటి ముందు న్యాయం కోసం ప్రియురాలు ధర్నాకు దిగిన సంఘటన శనివారం ధర్మారం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని మేడారంకు చెందిన ఆవుల శిరీష, బొట్ల వనపర్తి గ్రామానికి చెందిన రాచూరి వెంకటేష్‌తో నాలుగు సంవత్సరాల క్రితం పరిచయం ఏర్పడింది. తరువాత వారి పరిచయం ప్రేమ గా మారింది. కొన్ని రోజులు కలిసి మెలిసి తిరిగారు. అంతే కాకుండా మూడు సంవత్సరాల నుండి శిరీష వెంకటేష్ ఇంట్లోనే ఉంటుంది. వీరికి రెండేళ్ల పాప కూడా ఉంది. నాలుగు సంవత్సరాల నుండి పెళ్లి చేసుకుంటానని మభ్యపెడుతూ వచ్చాడని శిరీష వాపోపోయింది. పెళ్లి మాట తీయగానే మాట మారుస్తున్నాడని, అంతే కాకుండా తనను ఇంట్లో నుంచి గెంటి వేశాడని ఆరోపించింది. తనతో ఎలాంటి సంబంధం లేదని బుకాయిస్తున్నాడంటూ విలపించింది. ఈ బాధలన్నీ భరించలేక ధర్నాకు దిగినట్లు తెలిపింది. బాధితురాలికి మహిళా సంఘాలు కూడా మద్దతుగా నిలిచాయి. కాగా పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయింది.

# మూడున్నర కోట్లతో పుల్లూరు నారసింహ క్షేత్రాన్ని అభివృద్ధి చేశా

**రానున్న రోజుల్లో ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతా : మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు**



**సిద్దిపేట, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** పుల్లూరు నారసింహ క్షేత్రాన్ని సుమారు మూడున్నర కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో జరుగుతున్న పుల్లూరు బండ జాతర చివరి రోజు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బండ పైకి వాహనాలు వెళ్లడం కోసం 35 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, 35 లక్షల టీటీడీ నిధులతో దేవాలయాన్ని పునరుద్ధరింప జేశామన్నారు. 10లక్షల రూపాయలతో దేవాలయం చుట్టూ షెడ్ నిర్మించినట్లు వివరించారు. బండపై మంచినీటి సమస్యను శాశ్వతంగా దూరం చేయడం కోసం 80 లక్షల రూపాయలతో మంచినీటి ట్యాంకును నిర్మాణం చేశాం. 50 లక్షల రూపాయలతో బండపై కల్యాణ మండపం, సుమారు 20 లక్షల రూపాయలతో సుడా పార్క్ ను ఏర్పాటు చేసి వచ్చే భక్తులకు ఆహ్లాదాన్ని ఇచ్చామన్నారు. ఇలా అనేక అభివృద్ధి పనులు చేసినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని నిధులు కేటాయించి దేవాలయాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేస్తామని వివరించారు. పుల్లూరు బండ క్షేత్రాన్ని పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రాష్ట్రంలో ఎన్నో దేవాలయాలు అభివృద్ధి చేసుకున్నాం. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క దేవాలయానికి కూడా నిధులు మంజూరు చేయలేదని విమర్శించారు. కాళేశ్వరం జలాలతో స్వామి పాదాలు కడుగుతా అని చెప్పి ఆచరణలో చేసి చూపించామన్నారు.

# ఉత్తీర్ణత శాతం తగ్గిన పాఠశాలల హెచ్ఎం లకు నోటీసులు






- నారాయణపేట జిల్లా ర్యాంకును గతేడాది కంటే మెరుగైన స్థానంలో నిలపాలి
- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట, ఫిబ్రవరి1 (నిఘా న్యూస్):** చెప్పాము చేశాము, చూశాము అంటే సరిపోదని, పదో తరగతి పరీక్షా ఫలితాలలో నారాయణపేట జిల్లా ర్యాంకు ను గతేడాది కంటే మెరుగైన స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులకు ఇటీవలే నిర్వహించిన రివిజన్ టెస్ట్ -1 ఫలితాలపై జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మంది రంలో శనివారం సాయంత్రం జిల్లా విద్యా శాఖ అధి కారి గోవింద రాజుల అధ్యక్షతన జిల్లాలోని ఏంఈ ఓలు, 90పాఠశాలల హెచ్ఎంలతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఉన్నత, జిల్లా పరిషత్, కస్తూర్బా, మాడల్ పాఠశాల రివిజన్ టెస్ట్ -1 ఫలితాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తిలకించిన కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చాలా పాఠశాలలలో విద్యార్థులు గణితం, ఆంగ్లం, సామాన్య శాస్త్రాలలో తక్కువ మార్కులు వచ్చాయని, ఇంతకీ ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన సీ గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిని ఆ సబ్జెక్టులలో మంచి మార్కులు సాధించే విధంగా ప్రత్యేక తరగతులను తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తక్కువ ఉత్తీర్ణత శాతం నమోదైన పాఠశాలల హెచ్.ఎం లను కలెక్టర్ వివరణ అడిగారు. గత నెలలో జరిగిన సమీక్షలో గొప్పలు చెప్పారని, ఇప్పుడు ఆశించిన స్థాయిలో ఫలితాలు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. విద్యార్థులు సరిగ్గా చదవడం లేదని, గైర్హాజర్ అవుతున్నారని, సబ్జెక్టులు వారికి అర్థం కావడం లేదని ఏడాది చివర్లో, వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో చెబితే ఎలాగని తక్కువ ఉత్తీర్ణత శాతం నమోదైన పాఠశాలల హెచ్ఎం లపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. సబ్జెక్టుల ఉపాధ్యాయులు, విద్యార్థులపై కారణాలు చెప్పకుండా పాఠశాల పూర్తి బాధ్యత హెచ్ఎం లదే అని, పాఠశాలల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. ఏదో మారుమూల ప్రాంతంలోని పాఠశాలల ఉత్తీర్ణత శాతం తగ్గిందంటే పర్వాలేదు కానీ జిల్లా కేంద్రానికి సమీపంలోని జాజాపూర్ పాఠశాల ఉత్తీర్ణత శాతం కూడా తగ్గిందంటే ఇంతకీ ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. పరీక్షకు గైర్హాజర్ అయిన విద్యార్థులకు మరుసటి రోజు పరీక్ష రాయించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రివిజన్ చేయించాలన్నారు. ఉత్తీర్ణత తక్కువ వచ్చిన పాఠశాలల పై ప్రత్యేక శ్రద్ధ వహించి, రివిజన్-2 పరీక్షలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డీఈవోను ఆమె ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలపై సీరియస్ నెస్ లేదని, ఇలాగే ఉంటే గతేడాది కంటే జిల్లా ర్యాంక్ చివరి స్థానానికి పడిపోతుందని, ఇప్పటికైనా ఉపాధ్యాయులు, హెచ్ఎంలు, ఎంఈఓ లు తమ తమ పరిధిలో శాయశక్తులా విద్యార్థులకు స్పెషల్ క్లాసులు తీసుకొని, అర్థం కాని సబ్జెక్టుల చాప్టర్ల పై వీలైనంత ఎక్కువగా రివిజన్ చేయించి పరీక్షలను బాగా రాసేలా విద్యార్థులను సిద్ధం చేయాలని కోరారు.

జిల్లాలో రివిజన్ టెస్ట్-1 లో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల హెచ్ఎం లతో కలెక్టర్ మాట్లాడారు. ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఇతర పాఠశాలల హెచ్ఎం లకు సూచించాలని ఆమె తెలిపారు. ఇకపై రివిజన్ టెస్ట్-2 లో ఉత్తీర్ణత శాతం తగ్గితే ఆయా పాఠశాలల హెచ్ఎం లకు నోటీసులు ఇవ్వాలని, అలాగే ఈ సమీక్ష సమావేశానికి ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజర్ అయిన హెచ్ఎం లకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమీక్షలో ట్రైనీ కలెక్టర్ గరీమానరుల, సీఎంఓ రాజేందర్, ఏఎంఓ విద్యాసాగర్, సెక్టోరల్ అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం వివిధ ప్రాథమిక పాఠశాలలకు వచ్చిన ఎఫ్.ఎల్.ఎన్. స్టడీ మెటీరియల్‌ను జిల్లా కలెక్టర్ హెచ్ఎం లకు అందజేశారు.

# టీడీపీ దిగజారుడు రాజకీయాలు చేస్తోంది

**వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబు**

**గుంటూరు,ఫిబ్రవరి1(నిఘా న్యూస్):** టీడీపీ ప్రభుత్వంపై మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. టీడీపీ దిగజారుడు రాజకీయాలు చేస్తోందని.. పార్టీ ఫిరాయింపులను టీడీపీ నాయకులు ప్రోత్సహిస్తున్నారన్నారని మండిపడ్డారు. గుంటూరులో అంబటి మీడియాతో మాట్లాడారు. 'కేవలం 11 స్థానాలు గెలిచిన కూటమి ఎలా స్థాయి సంగం ఎన్నికల్లో పోటీ చేస్తుంది. ఇప్పటికే నలుగురికి పచ్చ కండువాలు వేసేశారని.. టీడీపీ పెట్టిన క్యాంప్‌లో ఫ్యాన్ గుర్తుపై గెలిచిన కార్పొరేటర్‌లు ఉన్నారు. మేము కోడి పిల్లలను కాపాడుకున్నట్లు మా కార్పొరేటర్లను కాపాడుకుంటున్నాం. టీడీపీ వాళ్లు మా కార్పొరేటర్లను గద్దలు తన్నుకుపోయినట్టుగా తన్నుకుపోతున్నారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చేస్తున్న పనులు.. చంద్రబాబు గమనించాలి. పెమ్మసానికి ప్రజాస్వామ్య విలువలు చంద్రబాబు నేర్పించాలి. పెమ్మసాని నిజాయితీగా సంపాదించిన రూ.5వేల కోట్ల సొమ్ముతో అప్రజాస్వామికంగా కార్పొరేటర్లను కొంటున్నారు.' అని అంబటి ఆరోపించారు. కక్కిన కూడుకు ఆశపడే స్థాయికి టీడీపీ నేతలు దిగజారిపోయారు. ఎత్తుగడలు వేరు.. విలువలు వేరు. మద్దాలి గిరి మా పార్టీలోకి ఎలా వచ్చారో ఆ దేవుడికే తెలుసు. కానీ కార్పొరేటర్లను కొనేశాం అని కేంద్ర మంత్రి పెమ్మసాని ఒప్పేసుకున్నారు. గుంటూరులో కూటమి నాయకుల రాజకీయాలు.. కక్కిన కూటికి ఆశపడుతున్నట్లుగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఫ్యాన్ గుర్తుపై గెలిచిన కార్పొరేటర్లతో టీడీపీ నాయకులు క్యాంపు రాజకీయాలు నడుపుతున్నారని.. స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో వైసీపీ కార్పొరేటర్లు అంతరాత్మ ప్రబోధనతో ఓటు వేయాలని సూచించారు. జగన్ పెట్టిన భిక్షతోనే కార్పొరేటర్ అయ్యామనే విషయాన్ని.. కూటమికి వెళ్లిపోయిన వైసీపీ కార్పొరేటర్లు గుర్తుపెట్టుకోవాలని చంద్రబాబు సూచించారు.

# రంగశాయిపేటలో ఘనంగా బొడ్రాయి ఉత్సవం



**వరంగల్, ఫిబ్రవరి 1(నిఘా న్యూస్):** నగరంలోని 42వ డివిజన్ రంగశాయి పేటలో గ్రామ దేవత ప్రథమ వార్షిక మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ఉత్సవ కన్వీనర్లు గుండు పూర్ణచందర్, కొల్లూరి యో, కేడల జనార్దన్ లు ప్రథమ వార్షిక ఉత్సవాలను టెంకాయ కొట్టి ప్రారంభించారు. రంగశాయిపేట యూత్ ఫోర్స్ (ఆర్‌వైఎఫ్) ఉత్సవ నిర్వ హణ కమిటీ ఆధ్వర్యంలో రంగశాయిపేట లోని నెహ్రూ కూడలి వద్ద మరియు రామా లయం వద్ద గల బొడ్రాయిలకు ఉదయం నుండి మహిళలు, భక్తులు విగ్రహాలకు జలాభిషేకం చేశారు. ఉదయం 6 గం.ల నుండి మహిళలు జలాభిషేకాలు చేయడానికి బారులు తీరారు. బొడ్రాయి ఆవరణలో దంపతులచే సామూ హిక హోమ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పురోహితులు వెలిదే నర సింహమూర్తి, వెలిదే ప్రభాకర శాస్త్రి, వెలిదే భార్గవ శర్మ, వెలిదే ప్రదీప్ శాస్త్రి ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసా దాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ వై ఎఫ్ సభ్యులుఉత్సవ కమిటీ కన్వీనర్లు, గుండు పూర్ణచందర్, కొల్లూరి యోగానంద్, కేడల జనార్దన్, 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి,శేర్ల అనిల్ కుమార్, కర్నె రవీందర్,కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహారాములు, తాళ్లపల్లి అర్జున్ గౌడ్, మంతని సునీత, బజ్జూరి వీరేశం, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఫిబ్రవరి 2 ఆదివారం బోనాల జాతర..**

ఉత్సవాలలో భాగంగా ఆదివారం రంగశాయిపేటలో బొడ్రాయి బోనాల పండుగను ఉదయం నుండి సాయంత్రం వరకు జరుపుకోనున్నారు. వేల సంఖ్యలో భక్తులు డోలు చప్పులతో వివిధ కులస్తులు డప్పు చప్పులతో బోనాలతో తరలి వచ్చే అవకాశం ఉండటంతో తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్ వై ఎఫ్ బాధ్యులు కోరారు.

# రాష్ట్రపతిపై వ్యాఖ్యలు సోనియా గాంధీ అహంకారానికి నిదర్శనం




**బడంగ్పేట్‌లో సోనియా గాంధీ చిత్రపటం దగ్ధం**

**బాలాపూర్, ఫిబ్రవరి 1 యు,(నిఘా న్యూస్):** రాష్ట్రపతి ముర్ముపై సోనియాగాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఆమె అహంకారానికి నిదర్శనమని బిజెపి నాయకులు మండిపడ్డారు. రాష్ట్రపతి పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ క్లస్టర్ 1, 2ల అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో సోనియాగాంధీ చిత్రపటాన్ని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ గిరిజన మహిళ అయినా ద్రౌపది ముర్ము పై చేసిన వ్యాఖ్యలు క్షమించరానివని ఆమె తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజెపి ప్రభుత్వం బీజెపి పార్టీకి సంబంధించిన వ్యక్తులకు కాకుండా సమాజం మీద అవగాహన కలిగిన వ్యక్తులకు మూడు పర్యాయాలు రాష్ట్రపతి పదవి అబ్దుల్ కలాం, రామ్ నాథ్ కోవింద్, ద్రౌపది మురుము లకు గౌరవం ఇచ్చి దేశ అత్యున్నత పదవైన రాష్ట్రపతి పదవిని ఇచ్చి గౌరవించిందని వారు అన్నారు. ఇటలీలో పుట్టిన సోనియా గాంధీ భారత దేశ సంస్కృతికి తూట్లు పొడిచి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు సంపన్న వర్గాలకు రాష్ట్ర పదవి కట్టపెట్టిన సోనియాగాంధీ సంపన్న వర్గాల పార్టీగా కాంగ్రెస్ పార్టీ నిరూపించుకున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలను శంకర్ రెడ్డి, కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, సామ సంజీవరెడ్డి, గుర్రం మల్లారెడ్డి, నడికుడి యాదగిరి, ఏనుగు రామిరెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, నిమ్మల శ్రీకాంత్ గౌడ్, వేణుగౌడ్, జగదీశ్వర్ రాజు, నర్సింహారెడ్డి శూరకర్ణ రెడ్డి, రామిడీ మహేందర్ రెడ్డి, లాలా సందీప్, కుంటి భాస్కర్, ఇల్లేందుల సాయి సంతోష్ మహేందర్, గోపాల్, నరేందర్ చారి, దేశపాక జగన్, నరేష్, మహిళా మోర్చా నాయకురాలు పద్మజ, బాలమణి, బంగారు రాజకుమార్, శివరాంరెడ్డి, సైదులు, లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, భరత్ ముదిరాజ్, మహేందర్, తిరుమలేష్ , కిరణ్, సతీష్ నంద, ప్రవీణ్ గౌడ్, రాంబాబు, శేఖర్ తదితర బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం

**అనంతపురం,ఫిబ్రవరి1(నిఘా న్యూస్):** జిల్లాలోని కల్లు గీత కార్మికులు మద్యం దుకాణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని అనంతపురం ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఈఎస్) రామమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలోని తన చాంబర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఫిబ్రవరి ఐదో తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఫిబ్రవరి 7న కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో కలెక్టర్ సమక్షంలో లాటరీ తీస్తామన్నారు. జిల్లాలో 14 మద్యం షాపులను కల్లుగీత కార్మికులైన ఈడిగ, గౌడ్, గౌడ, గౌండ్ల, కళాలి కులస్థులకు కేటాయించినట్లు తెలిపారు. ఈడిగకు 9, గౌడ్‌కు 2, గౌడ, గౌండ్ల, కళాలి కులస్థులకు ఒక్కొక్కటి చొప్పున దుకాణాలు కేటాయించామన్నారు. ఈడిగ కులస్థులు గుంతకల్లు, రాయదుర్గం, గుత్తి, కళ్యాణదుర్గం, మున్సిపాలిటీలు, కంబదూరు, గుమ్మఘట్ట, గుంతకల్లు రూరల్, రాప్తాడు, బెళుగుప్ప మండలాల్లో దుకాణాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. గౌడ్ కులస్థులు అనంతపురం నగర పాలక సంస్థ, గుత్తి రూరల్ మండలంలోని దుకాణాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. గౌడ రాయదుర్గం రూరల్, గౌండ్ల కులస్థులు డి.హీరేహాళ్, కళాలి కులస్థులు తాడిపత్రి మున్సిపాలిటీలోని దుకాణాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లాలోని 10 ఎక్సైజ్ పోలీసు స్టేషన్లల్లో దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. జిల్లాకు చెందిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు. దరఖాస్తుదారులు రూ.2 లక్షలు నాన్‌రిఫండబుల్ దరఖాస్తు ఫీజు చెల్లించాలన్నారు. కల్లుగీత కార్మికులకు మద్యం షాపుల లైసెన్స్ ఫీజులో 50 శాతం రాయితీని ప్రభుత్వం కల్పించినట్లు వివరించారు.

# లారీ ఢీకొట్టిన బస్సులు...

**40 మంది ప్రయాణికులకు గాయాలు**

**జోగులాంబ గద్వాల, ఫిబ్రవరి1 (నిఘా న్యూస్):** లారీని బస్సులు ఢీకొట్టడంతో పలువురు ప్రయాణికులకు తీవ్ర గాయాలైన సంఘటన జోగులాంబ గద్వాల జిల్లాలో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే...ఉండల్లి మండలం పుల్లూరు టోల్ ప్లాజా వద్ద లారీ యూటర్న్ తీసుకుంటుండగా హైదరాబాద్ నుంచి కడప వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ఢీకొట్టాయి. ఈ ప్రమాదంలో తిరుపతి వెళు న్న బస్సు డ్రైవర్ కాళ్లు విరిగాయి. సుమారు 40మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను కర్నూల్‌లోని హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# విద్యార్థులతో కారు కడిగించిన టీచర్

**విచారణ చేపట్టిన అధికారులు.. తల్లిదండ్రుల ఆగ్రహం**

**అమరావతి,ఫిబ్రవరి1(నిఘా న్యూస్):** ముగ్గురు విద్యార్థులతో ఓ ఉపాధ్యాయురాలు తన కారును కడిగించిన సంఘటన రాజమండ్రి జిల్లా రంగంపేట మండలంలోని వెంకటాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో చోటుచేసుకుంది. ఈ విషయం తెలిసిన విద్యాశాఖ అధికారులు విచారణ ప్రారంభించారు. పైగా స్థానిక ప్రభుత్వ అధికారులు కూడా ఈ విషయంపై స్పందించారు. ఈ సంఘటన గురించి విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ పాఠశాలలు.. విద్యార్థుల భద్రతకే ప్రాధాన్యతనిచ్చే స్థలాలుగా ఉండాలని పేర్కొన్నారు. చట్టాల ప్రకారం ఉపాధ్యాయులైనా సరే, విద్యార్థుల పట్ల అమర్యాదగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పని చేయించే ఏ విధానమైనా కూడా విద్యార్థుల విషయంలో అనుకూలంగా ఉండాలన్నారు. ఒకవేళ విద్యార్థులపై పని ఒత్తిడి తీసుకొస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మరోవైపు ఈ సంఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యా, బుద్ధులు చెప్పాల్సిన టీచర్లు, ఇలా విద్యార్థులతో పనులు చేయించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి పనులు చేయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సంఘటన నేపథ్యంలో పిల్లల సంరక్షణ బాధ్యత ఎలా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బాలకార్మిక చట్టం ప్రకారం, 14 సంవత్సరాల వయస్సులోపు చిన్న పిల్లలు పనుల్లో పాల్గొనడం నిషేధించబడింది. ఇది విద్యార్థులను అనవసరంగా పనిలో బలవంతం చేయడాన్ని అరికట్టడానికి రూపొందించబడింది. 14 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న విద్యార్థులందరూ పాఠశాలలో చదువు, ఆటలు ఇతర సంబంధిత కార్యకలాపాలలో పాల్గొనాలని తెలుపుతుంది. ఈ చట్టం ప్రకారం విద్యార్థులను ప్రైవేట్ లేదా ప్రభుత్వ రంగంలో అనవసరమైన పనుల్లో బలవంతంగా పనిచేయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు.

# ప్రజల మనిషి బిఆర్ఎస్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## బండారు లక్ష్మారెడ్డి లాంటి ఎమ్మెల్యే దొరకడం ఉప్పల్ ప్రజల అదృష్టం

## కలర్స్ థీమ్ పార్క్‌ను ప్రారంభించిన మేయర్ గద్వాల



**మల్లాపూర్, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ సమీపాన రూ.3 కోట్లతో ఏర్పాటు చేసినటువంటి కలర్స్ థీమ్ పార్క్‌ను జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. కలర్స్ థీమ్ పార్క్ ఆహ్లాదకరంగా బాగుందని అన్నారు. చిన్నారులు పెద్దలు కలిసి ఉదయం సాయంత్రం వేళలో పార్కులో సేద తీర్చని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో కూడా అవసరమైన చోట పార్కులను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. బండారు లక్ష్మారెడ్డి లాంటి ఎమ్మెల్యే మీకు దొరకడం ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు అదృష్టమని అన్నారు. ముందుండి పనులను ఎమ్మెల్యే చేపిస్తారని ఆమె ఎమ్మెల్యేని అభినందించారు. అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మరెడ్డి మాట్లాడుతూ ప్రజలు పార్కులను వినియోగించుకోవాలని సూచించారు. ఇంకా నియోజకవర్గ పరిధిలోని అవసరమైన చోట పార్కులను రోడ్లను మౌలిక వసతులను ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం కార్పొరేటర్ థీమ్ పార్క్ లో ఓపెన్ జిమ్, లైటింగ్ షో, వంటివి ఏర్పాటు చేయాలని మేయర్ ని పన్నాల దేవేందర్ రెడ్డి కోరారు. దీనికి మేయర్ స్పందిస్తూ అధికారులను ఆ పనులు చేపట్టాలని ఆదేశించారు. థీమ్ పార్క్ నిర్వహణ కోసం కమిటీని వేసుకొని నడిపిస్తే బాగుంటుందన్నారు. మేయర్, డిప్యూటీ మేయర్ ఎమ్మెల్యే పార్కును ప్రారంభించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డీసీ జగన్ పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలకు

# సన్నద్ధం కావాలి

- నోడల్ అధికారులకు బాధ్యతలు అప్పగించిన కలెక్టర్
- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సమీక్ష

**నారాయణపేట, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** గ్రామపంచాయతీ ఎన్నికలకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో జిల్లాకు చెందిన నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఎన్నికల విధుల నిర్వహణ బాధ్యతలను నోడల్ అధికారులకు అప్పగించారు. ఇప్పటికీ ఓటర్ జాబితా పోలింగ్ కేంద్రాలకు సిద్ధం చేయగా ఎన్నికల పర్యవేక్షకులకు సంబంధించి 12 మంది అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఒక్కో అంశంపై ఒక్కో అధికారిని నియమించి పర్యవేక్షించ బాధ్యతను అప్పగించారు. ఎన్నికల సంఘం ఎప్పుడు నోటిఫికేషన్ విడుదల చేసినా ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణలో డీఈవో గోవిందరాజు మాన్ పవర్ మేనేజ్మెంట్, డిఆర్‌డిఓ మొగులప్ప బ్యాలెట్ బాక్స్ మేనేజ్మెంట్, డీటీవో మెగా గాంధీ రవాణా, పిఆర్‌డిఈ జ్యోతి శిక్షణ, డీఏవో జాన్ సుధాకర్ సామగ్రి మేనేజ్మెంట్, జెడ్పీ సీఇఓ భాగ్య లక్ష్మి ఎంసీఎంసీ మేనేజ్మెంట్, ఎక్స్పెండిచర్ అకౌంట్స్, ఆంజనేయులు ఎక్స్పెండిచర్ మానిటరింగ్ మేనేజ్మెంట్, డిసిఓ సుదర్శన్ పరిశీలకులు, అంజయ్య బ్యాలెట్ పేపర్



మేనేజ్మెంట్, ఎంఎ రషీద్ మీడియా మేనేజ్మెంట్, యోగానంద్ హెల్ప్ లైన్ గ్రీవెన్స్, డిపిఓ కృష్ణ రిపోర్ట్స్ రిటన్స్ మేనేజ్మెంట్ వ్యవహరిస్తారని కలెక్టర్ వెల్లడించారు.


## శ్రీ వెంకటేశ్వర స్వామి జీయర్ స్వామి నూతన శిఖర ప్రతిష్ట

### హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్



మౌలాలి, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్): మీర్పేట్ హెచ్.బీ కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారిచే స్వామి వారి సన్నిధిలో భక్తులకు తీర్థ గోష్టి నూతన శిఖర ప్రతిష్ట (సుదర్శన చక్రం) కుంభాభిషేకం పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ప్రతిష్ట, పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రవీందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గుడిసెలోకి దూసుకెళ్లిన కారు... నాలుగేళ్ల బాలుడి మృతి



**మేడిపల్లి, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సిపిఆర్ఐ నుండి పర్వతాపూర్ వెళుతున్న రోడ్డులో అతివేగంగా కారు దూసుకు రావడంతో బాలుడు మృతి చెందిన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా, పెద్దగూడూరు మండలం గుండెంగ గ్రామానికి చెందిన అశోక్ తన కుటుంబంతో సాయిప్రియ నగర్ లో నిర్మాణం జరుగుతున్న బిల్డింగ్ వద్ద వాచ్ మెన్ గా పనిచేస్తూ గుడిసెలో నివసిస్తున్నాడు. శుక్రవారం రాత్రి సీపీఆర్ఐ రోడ్డులో అతివేగంగా దూసుకొచ్చిన కారు వీరు నివసించే గుడిసెలోకి దూసుకు వెళ్లింది. దీంతో గుడిసెలో ఉన్న బాలుడు అక్షిత్ (4) మృతి చెందాడు. అదే సమయంలో తల్లిదండ్రులు గుడిసెలో లేక పోవడంతో ప్రమాదం నుంచి తప్పించుకోవడం జరిగింది. కారులో ప్రయాణిస్తున్న వారు కారు వదిలి పరారయ్యారు. కారులో ప్రయాణిస్తున్నవారు మద్యం సేవించి ఉన్నారని, అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మాట తప్పిన అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి

- హనుమాన్ దేవాలయం పునర్నిర్మాణం పేరిట కమిటీ
- ఏడాది కాలంగా కాలయాపన చేస్తున్న దేవస్థాన సమితి
- దేవాలయ నిర్మాణం పేరిట 600 మంది నుండి నాలుగు వేల చొప్పున వసూలు
- ప్రశ్నించే వారిపై పోలీసులకు ఫిర్యాదు
- పునర్నిర్మాణ పనులు చేపట్టాలని హనుమాన్ బాల బృందం సభ్యుల డిమాండ్

**అంబర్‌పేట్, ఫిబ్రవరి 1(నిఘా న్యూస్):** అంబర్ పేట్ బుర్జు గల్లీలోని హనుమాన్ దేవాలయం పునర్నిర్మాణం విషయంలో దేవస్థాన సేవా సమితి సభ్యులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని హనుమాన్ బాల బృందం సభ్యులు శ్రీరామదాసు సంజీవచారి, అబ్బగోని జీవన్ గౌడ్‌లు ఆరోపించారు. శనివారం హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో వారు మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం దేవస్థాన సేవాసమితికి ప్రాతినిధ్యం వహిస్తున్న కార్యవర్గం ఎన్నికలకు ముందు బురుజు గల్లీలో హనుమాన్ దేవాలయాన్ని పునర్నిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కార్యవర్గం ఎన్నికై ఏడాదిన్నర గడిచిన దేవాలయ పునర్నిర్మాణ విషయంలో మాట తప్పుతూ వచ్చిందన్నారు. దీనిపై అంబర్ పేట గ్రామస్తుల నుంచి విమర్శలు రావడంతో చివరకు ఏడాది క్రితం దేవాలయ పునర్నిర్మాణ కమిటీని వేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలోనే అంబర్ పేట దేవస్థాన సేవా సమితికి కొత్త సభ్యత్వం ఇస్తూ, హనుమాన్ దేవాలయ




పునర్నిర్మాణం పేరిట 600 మంది కొత్త సభ్యులు ఒక్కొక్కరి నుండి రూ. 4000 చొప్పున దేవస్థాన సేవా సమితి వసూలు చేసిందని వారు తెలిపారు. సభ్యులు, దాతలు ఇచ్చిన డబ్బులు చేతిలో ఉన్నప్పటికీ దేవస్థాన సేవా సమితి హనుమాన్ దేవాలయం పునర్ నిర్మాణం విషయంలో ఏడాదికాలంగా కాలయాపన చేస్తూ వస్తుందని వారు ఆరోపించారు. ఈ విషయమై సామాజిక మాధ్యమాల ద్వారా ప్రశ్నించే వారిపై దేవస్థాన సేవా సమితి వారు అంబర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నారని వారు మండిపడ్డారు. హనుమాన్ దేవాలయాన్ని నిర్మించాలని అడిగితే పోలీసులకు ఫిర్యాదు చేస్తూ ఎదురు దాడికి దిగడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. అంబర్ పేట దేవస్థాన సేవాసమితి నిర్లక్ష్య వైఖరిని గ్రామస్తులందరూ గమనిస్తున్నారని సంజీవాచారి, జీవన్ గౌడ్ లు గుర్తు చేశారు. ఇప్పటికైనా అంబర్ పేట గ్రామ పెద్దలు స్పందించి హనుమాన్ దేవాలయ పునర్ నిర్మాణం పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# కార్మికుల, రైతు వ్యతిరేక బడ్జెట్

### కేంద్ర బడ్జెట్ పత్రాలను దగ్ధం చేసిన సిపిఎం జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల నిరసన



**నారాయణపేట, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** 2025 -26 కేంద్ర ప్రభుత్వం శనివారం నిర్మలా సీతారామన్ చేత ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక కర్షక ప్రజల వ్యతిరేక బడ్జెట్ అని, కార్పొరేట్ శక్తులకు మేలు కలిగించే బడ్జెట్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ విమర్శించారు. శనివారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర నమూనా బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ప్రధాని మోదిన రైతు బడ్జెట్ అంటూనే రైతు రుణమాఫీకి తగిన బడ్జెట్ కేటాయించలేదని, విద్యుత్ సంస్కరణలతో వ్యవసాయరంగం పారిశ్రామిక రంగం కుదేలు అవుతాయన్నారు. ఉపాధి పథకానికి తగిన నిధులు కేటాయించలేదని, కార్మికులను బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్‌లు రద్దు చేయలేదని విమర్శించారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికుల, ఫీల్డ్ అసిస్టెంట్లు, వివోఏ తదితర స్కీములలో పనిచేస్తున్న కార్మికులను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలన్న డిమాండ్‌ను పట్టించుకోలేదని విమర్శించారు. భీమా రంగంలో 74శాతం ఉన్న ఎఫ్డిఐ ని 100శాతానికి పెంచడం ఎల్ఐసి ని పూర్తిగా ధ్వంసం చేయడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. ఖనిజ సంపద ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పడం తదితర నిర్ణయాలతో బడ్జెట్ కూడుకొని ఉన్నదని అందువల్ల ఈ నమూన బడ్జెట్ పత్రాలను దగ్ధం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్, వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు కేకాశప్ప తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్ తదితరులు ఉన్నారు.

## బీజేపీ సంపన్నుల బడ్జెట్

### ఉపాధి, వ్యవసాయ రంగాల పట్ల ఉదాసీనత

### సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు



**ఖమ్మం, ఫిబ్రవరి 1(నిఘా న్యూస్):** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 కేంద్ర బడ్జెట్ సంపన్నుల బడ్జెట్ అని నిర్మలా సీతారామన్ మరోసారి ధనిక, కార్పొరేట్ వర్గాలకు కొమ్ముకాశారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. అంకెల గారడీ చేసిందని ఆయన తెలిపారు. కేంద్ర బడ్జెట్పై స్పందిస్తూ శనివారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలో నిరుద్యోగం పెరిగి ఉపాధి లేక యువత దేశానికి భారమవుతున్న దశలో ఉపాధి రంగాలను పూర్తిగా విస్మరించారని ఆయన తెలిపారు. 11ఏళ్ల బిజెపి పాలనలో నిరుద్యోగం గనణీయంగా పెరిగిందని పెరిగిన నిరుద్యోగానికి తగిన రీతిలో ఉపాధి కల్పన లేదన్నారు. అసలు ఉపాధి కల్పన ఊసెత్తలేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికీ దేశంలో 50 శాతానికి పైబడి వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని అటువంటి వ్యవసాయ రంగం పట్ల ఉదాసీన వైఖరి అవలంభించారన్నారు. ప్రతి బడ్జెట్లోనూ వ్యవసాయ రంగానికి కేటాయింపులు జరపడం దానిని ఖర్చు చేయకపోవడం అలవాటుగా, బిజెపికి అనవాయితీగా వస్తుందన్నారు. దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలను నిలువరించే ఏ చర్య బడ్జెట్లో లేదని ఇది సంపన్నులను మరింత సంపన్నులుగా పేదవాడిని మరింత పేదవానిగా మార్చే బడ్జెట్ అని హేమంతరావు స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలు, ఆరోగ్యం, విద్య, వైద్యం, గ్రామీణ పేదలకు అవసరమైన గ్రామీణ ఉపాధి హామీ పథకం మొదలైన వాటికి నామ మాత్రపు కేటాయింపులు చేశారని ఆరోపించారు. బీమా రంగంలో నూరు శాతం ఎఫ్‌డిఐ లను ఆహ్వానించడం ద్వారా ప్రైవేటు రంగానికి మోడీ సర్కార్ తలొగ్గినట్లు అయిందని దీనితో పబ్లిక్ సెక్టార్ పూర్తిగా దెబ్బతింటుందని ఆయన తెలిపారు. ధరల నియంత్రణకు సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకోలేదని దీనితో పేదలు మరింత ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. తెలంగాణ పట్ల రాజకీయ వివక్ష ప్రదర్శించారని హేమంతరావు తెలిపారు. ఒక రాష్ట్రంగా పరిగణించకుండా కక్ష సాధింపు ధోరణిని అవలంభించారని ఇది కేవలం బిజెపి రాజకీయ అవసరాలు, మోడీ అనియయుల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ అని హేమంతరావు తెలిపారు.

## 10వ విద్యార్థులకు ఉదయం సాయంత్రం అల్పాహారం


### కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం.డి షరీఫ్



**తాండూరు, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు కొనసాగుతున్న తరుణంలో, ప్రభుత్వ ఆదేశానుసారం శనివారం నుండి ప్రత్యేక తరగతులలో విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేయడం జరుగుతుందని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం.డి షరీఫ్ వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు కొనసాగుతున్న ప్రత్యేక తరగతులలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం.డి షరీఫ్ విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. అల్పాహారం స్వీకరించిన విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం.డి షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేయడం ఎంతో సంతోషకరమైన విషయం అని, ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేక తరగతులు కొనసాగే వరకు ప్రతిరోజు సాయంత్రం విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రోజు ఒకే రకమైన అల్పాహారం కాకుండా, ఒక్కో రోజు ఒక్కో రకమైన అల్పాహారం పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. ఉడకపెట్టిన పెసర్లు, పల్లీలు బెల్లం, చిరుధాన్యాలతో చేసిన మిల్లెట్ బిస్కెట్, ఉడకపెట్టిన బెబ్బేర్లు, ఉల్లిపాయ పకోడీ, ఉడకపెట్టిన శనగలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని, పదిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. నాగరాజ్ హిందీ ఉపాధ్యాయులు రవికుమార్ సుగంధి, హిందీ ఉపాధ్యాయులు శంషోద్దీన్, విద్యార్థులు ఉన్నారు.

# అక్రమ నిర్మాణం... కూల్చి వేసేందుకు యంత్రాలు లేవు

- రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నా రహదారిపైకి దూసుకు వచ్చిన అక్రమ నిర్మాణం
- యధేచ్ఛగా కొనసాగుతున్న నిర్మాణ పనులు
- ఇప్పట్లో కూల్చి వేయలేమని చెబుతున్న మున్సిపల్ కమిషనర్
- ఇప్పుడు కాకపోతే మరెప్పుడు చర్యలు తీసుకుంటారని ప్రశ్నించిన స్థానికులు



**నాగారం, ఫిబ్రవరి 1 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లా కీసర మండల్ నాగారం మునిసిపల్ పరిధిలోని ఆర్ ఎల్ నగర్ ప్రధాన రహదారి వెడల్పు విస్తరణలో భాగంగా భారీ అక్రమ నిర్మాణం స్థానిక మునిసిపల్ కమీషనర్, అధికారులు చర్యలు శూన్యం కొనసాగుతున్న నిర్మాణం. వివరాల్లోకి వెళితే నాగారంలోని రాంపల్లి చౌరస్తా నుండి ఘట్కేసర్ వరకు 100ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు మొదలు పెట్టారు. అయితే ఆర్ ఎల్ నగర్ ప్రధాన రహదారి ఎలాంటి సెట్బ్యాక్ లేకుండా భారీ అక్రమ నిర్మాణం చేస్తుంటే నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న స్థానిక కమీషనర్ భాస్కర్ రెడ్డి వివరణ కోరగా దానిని కూల్చివేతలు చేయాలంటే పెద్ద పెద్ద కూల్చివేతల బుల్డోజర్ లు కావాలని అది ఇప్పట్లో అయ్యే అవకాశం లేదని, అవన్నీ సమర్చుకొని చేస్తామని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. నిత్యం కొనసాగుతున్న అక్రమ నిర్మాణం పని ఆపకుండా చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు. ప్రస్తుతం అక్రమ నిర్మాణం జరిగినట్లయితే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ట్రాఫిక్ సమస్య వచ్చే అవకాశం, అక్రమ నిర్మాణ సమయంలో ఏమి చేశారు అంటూ విమర్శలు వస్తాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఆర్ అండ్ బి అధికారులు, డైరెక్టర్ అఫ్ కంట్రీ ప్లానింగ్ అధికారులు తెలంగాణ రాష్ట్రం చర్యలు తీసుకోని ప్రజలకు జరిగే ఇబ్బందులకు గురికాకుండ చూడవలసిన బాధ్యత వున్నదని వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక అధికారులు నిర్మాణంకు పూర్తి సహాయ సహకారం అందించడంతో అక్రమ నిర్మాణం పెద్ద ఎత్తున జరుగుతుందిని స్థానిక ప్రజలు ఇచ్చిన సమాచారం. అక్రమ నిర్మాణం పై ఏ మేరకు చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com